RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ తల్లి
తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి
ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :347 మంగళవారం , ఏప్రిల్ 14, 2026, పేజీలు -20 వెల :5/-

## మహిళా కోటాతో డీలిమిటేషన్‌కు
# ముడిపెట్టవద్దు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

అసెంబ్లీ సీట్లలో మహిళా కోటా వెంటనే అమలు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ పేరుతో డీలిమిటేషన్‌ని ముందుకు తేవొద్దని సూచించారు. డీలిమిటేషన్‌పై కేంద్రం తీరు సరైనది కాదని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్, లోక్‌సభ డీలిమిటేషన్ వేర్వేరు అంశాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రస్తావించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ పెట్టారు. జనాభా ఆధారిత డీలిమిటేషన్‌పై ఆందోళనలు చేయొద్దని అన్నారు. దక్షిణ, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. - మిగతా2లో

## వచ్చే విద్యాసంవత్సరానికి
# డిగ్రీ ప్రవేశాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026-27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ పక్రియ కొనసాగుతుంది. అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. - మిగతా2లో

## తండ్రికి ఘన నివాళులు
## మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తన తండ్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత డి. శ్రీపాదరావు వర్ధంతి (ఏప్రిల్ 13) సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో - మిగతా2లో

## మహిళా రిజర్వేషన్ల పై
# విమర్శలు తగవు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌ను దేశ ప్రజలు స్వాగతిస్తున్నారని ఎన్డీయే కూటమి పార్టీల నేతలే చెబుతున్నారని బిజెపి ఎంపి డికె అరుణ అన్నారు. మహిళా రిజర్వేషన్ అంశానికి ప్రతి పక్ష పార్టీలు మద్దతు ఇస్తూనే డీలి మిటేషన్ పై విమర్శలు చేస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విమర్శలు - మిగతా2లో

## కేసీఆర్‌కు మంత్రి సీతక్క
# లీగల్ నోటీసులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి



తన పై సోషల్ మీడియా వేదికగా సాగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా పరిగణించిన మంత్రి సీతక్క.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లీగల్ నోటీసులు పంపారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు ఫోన్ల పంపిణీ విషయంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని, అవి తన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నాయని ఆమె ఆగ్రహం వ్యక్తం - మిగతా2లో

# ఇక చొరబాటుదారులను
# తరిమికొట్టే సమయం వచ్చింది

తెలంగాణ పత్రిక ప్రతినిధి



దేశంలో నక్సలిజాన్ని నరేంద్ర మోదీ ప్రభుత్వం పూర్తిగా అణిచివేసిందని, ఇప్పుడు చొరబాటుదారులను తరిమికొట్టే సమయం ఆసన్నమైందని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. పశ్చిమ బెంగాల్ లోని రాణిగంజ్ ప్రాంతంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, త్వరలో జరగనున్న అసెంబ్లీ - మిగతా2లో

## పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి



అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. - మిగతా2లో

## ఈ ప్రభుత్వం రైతుల కోసమా..
# దళారుల కోసమా



తెలంగాణ పత్రిక ప్రతినిధి

పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతోందంటూ బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన రైతుల కష్టాలను అడిగి - మిగతా12లో

## ఐటి ఉద్యోగుల భద్రత
# పై ప్రత్యేక దృష్టి

తెలంగాణ పత్రిక ప్రతినిధి



నాసిక్‌లో జరిగిన 'లవ్ జిహాద్' ఆరోపణల కేసు నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు, వేధింపులు, రహస్య - మిగతా2లో

## వికసిత భారత్ లక్ష్య సాధనలో
## మినరల్స్ కూడా కీలకమే



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రపంచవ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్ ప్రాముఖ్యం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2047 వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో మినరల్స్ కీలకమని చెప్పుకొచ్చారు. మినరల్ రంగంలో ఆత్మనిర్భరత - మిగతా2లో

తెలంగాణ పత్రిక



## వచ్చే విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026-27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ ప్రక్రియ కొనసాగుతుంది. అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగనుంది. మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు జరగనుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

## ఇక చొరబాటుదారులను తరిమికొట్టే సమయం వచ్చింది

-మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్‌లోని రాణిగంజ్ ప్రాంతంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బెంగాల్ ప్రజలు బాంబులు, తూటాలకు ఓట్లతో జవాబు ఇస్తారని అన్నారు. మమతా బెనర్జీని గద్దె దించాలని రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు. రాబోయే ప్రభుత్వం బీజేపీదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ రోజు తృణమూల్ కాంగ్రెస్ గూండాలు అరాచకాలకు స్వస్తి చెప్పి ఇళ్లలోనే ఉండిపోవాలని లేదంటే తమ ప్రభుత్వం వచ్చాక వారిని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. బెంగాల్ సహా అన్ని రాష్ట్రాల్లో ఉన్న చొరబాటుదారులను వెనక్కి పంపిస్తామని అమిత్ షా అన్నారు. మమతా బెనర్జీ ప్రభుత్వం గతంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వానికి మద్దతిచ్చారని, కానీ నాటి కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, చొరబాట్లపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పైగా ఉగ్రవాదులకు బిర్యానీతో విందు ఇచ్చిందని ధ్వజమెత్తారు. పహల్గామ్ ఉగ్రదాడికి మోదీ ప్రభుత్వం ప్రతీకారం తీర్చుకుందని, పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను కోలుకోలేని దెబ్బ తీసిందని అన్నారు. రాత్రి సమయాల్లో మహిళలు ఒంటరిగా తిరగాల్సిన అవసరం ఏమొచ్చిందని గతంలో మమతా బెనర్జీ అన్నారని, అలాంటి మాటలు ఆమె పదవికి సిగ్గుచేటు అన్నారు. ఆర్జీకర్ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్ధరాత్రి కూడా మహిళలు ధైర్యంగా తిరిగే వాతావరణాన్ని తాము బెంగాల్‌లో సృష్టిస్తామని అమిత్ షా తెలిపారు.

## తండ్రికి ఘన నివాళులు...మంత్రి శ్రీధర్ బాబు

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తన తండ్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత డి. శ్రీపాదరావు వర్ధంతి (ఏప్రిల్ 13) సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఫొటోలను పంచుకుని, తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తండ్రి నేర్పిన విలువలనే మార్గదర్శకాలుగా ప్రజాసేవలో ముందుకు సాగుతానని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తన సందేశాన్ని పంచుకున్నారు. "నాన్నా... మీరు నేర్పిన సంస్కారం, అందించిన విలువలు, చూపిన బాట... ప్రజా సేవలో నన్ను నిత్యం ముందుకు నడిపించే వెలుగు దివ్వెలు. మీ అడుగుజాడలే నా ధైర్యం.. మీ ఆశీస్సులే నా బలం. మీ వారసత్వాన్ని గుండెల్లో మోస్తూ... మీ ఆశయాలే మార్గదర్శకంగా... మీ బిడ్డగా నా ఆఖరి శ్వాస వరకు 'మంథని' ప్రజల కోసమే పని చేస్తా. మీ స్ఫూర్తితో మొదలైన నా ఈ సేవా యజ్ఞం ఆగదు.. ప్రజల పట్ల నాకున్న ఈ సంకల్పం సడలదు. మీ అడుగుజాడల్లో నా ఈ ప్రయాణం నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది" అని పేర్కొన్నారు. కాగా, శ్రీపాదరావు 1999 ఏప్రిల్ 13న కరీంనగర్ జిల్లాలో నక్సలైట్ల చేతిలో దారుణ హత్యకు గురయ్యారు. ఆయన మరణానంతరం శ్రీధర్ బాబు రాజకీయాల్లోకి ప్రవేశించి, మంథని నియోజకవర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

## కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

అంగన్‌వాడీ కార్యకర్తలకు ఫోన్ల పంపిణీ విషయంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని, అవి తన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ బాధ్యుడిగా ఈ ప్రచారానికి కేసీఆరే జవాబుదారీ వహించాలని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం ఫోన్లను పంపిణీ చేసింది. అయితే, ఒక్కో ఫోన్‌ను మార్కెట్ ధర కంటే అధిక మొత్తానికి కొనుగోలు చేసి మంత్రి కమీషన్లు తీసుకున్నారంటూ బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాయి. దీనిపై మంత్రి ఇప్పటికే వివరణ ఇస్తూ.. ఒక్కో ఫోన్‌ను కేవలం రూ. 11,650కే అత్యంత పారదర్శకంగా కొనుగోలు చేశామని వెల్లడించారు. తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ఆమె మండిపడ్డారు. తప్పుడు ఆరోపణలతో కూడిన సోషల్ మీడియా పోస్టులను 48 గంటల్లోగా తొలగించాలని నోటీసుల్లో సీతక్క డిమాండ్ చేశారు. తన ప్రతిష్టకు భంగం కలిగించినందుకు కేసీఆర్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని అన్నారు. నిర్ణీత సమయంలో స్పందించకపోతే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

# మహిళా కోటాతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ సీట్లలో మహిళా కోటా వెంటనే అమలు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ పేరుతో డీలిమిటేషన్‌ని ముందుకు తేవొద్దని సూచించారు. డీలిమిటేషన్‌పై కేంద్రం తీరు సరైనది కాదని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్, లోక్‌సభ డీలిమిటేషన్ వేర్వేరు అంశాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రస్తావించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ పెట్టారు. జనాభా ఆధారిత డీలిమిటేషన్ పై ఆందోళనలు చేయొద్దని అన్నారు. దక్షిణ, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డీలిమిటేషన్ తాత్కాలిక రాజకీయ లాభమని, కానీ దేశానికి తీరని నష్టమని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ ప్రయోజనం.. పార్టీ ప్రయోజనాల కంటే ముఖ్యమైనదని చెప్పారు. పోరాటా విధానానికి ప్రత్యామ్నాయాలు పరిశీలించాలని సూచించారు. డీలిమిటేషన్‌పై అన్ని పార్టీలతో చర్చించి కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

-మొదటిపేజీ తరువాయి

అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఇరాన్‌పై పరిమిత స్థాయిలో సైనిక దాడులను పునరుద్ధరించేలా అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సలహాదారులు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ దాడులకు ట్రంప్ అంగీకరిస్తారా? లేదా అనేదానిపై ఇంకా స్పష్టత లేదు. ఇరాన్ (ఎసజీని)ను నలువైపులా నిర్బంధించి, హర్మూజ్ జలసంధిపై నియంత్రణ తెచ్చుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మిత్ర దేశాలతో కలిసి ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు భద్రత కల్పించే అంశంపై అమెరికా అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అటు, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కూడా ఇరాన్‌పై దాడులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్‌పై దాడుల పునరుద్ధరణ విషయంలో ట్రంప్ నిర్ణయం కోసం ఇజ్రాయెల్ ఎదురుచూస్తున్నట్లు ఆ కథనాలు తెలిపాయి. అయితే, ఈలోగా టెహ్రాన్ తమపై దాడి చేస్తే మాత్రం ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఐడీఎఫ్ హెచ్చరిస్తోంది. ఇదిలా ఉండగా.. యూఎస్-ఇరాన్ చర్చలు విఫలం కావడంతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇరాన్ పోర్టుల నుంచి నౌకలు హోర్ముజ్ మీదుగా రాకపోకలు సాగించకుండా నేటి సాయంత్రం 7.30 (భారత కాలమానం ప్రకారం) నిర్బంధం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీంతో పాటు ఇరాన్‌పై యూఎస్, ఇజ్రాయెల్‌లు మళ్లీ దాడులు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఇజ్రాయెల్ దాడులను ప్లాన్ చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్మీ సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ఇజ్రాయెల్ రక్షణ దళం చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జమీర్ ఆదేశించారు. మరోవైపు, ఇరాన్‌పై పరిమిత స్థాయిలో దాడులు చేసేందుకు ట్రంప్, ఆయన సలహాదారులు యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇరాన్‌ను అన్ని వైపుల నుంచి దిగ్బంధించి చర్చల్లో ప్రతిష్టంభనను తొలగించాలనేది యూఎస్ ప్రభుత్వం ఉద్దేశమని కథనాలు వెలువడ్డాయి. ఈ దిశగా నాటో దేశాలను కూడా రంగంలోకి దింపేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే హోర్ముజ్ మీదుగా నౌకల రాకపోకలను ఇరాన్ నిలిపివేసిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలాల్లోకి యూఎస్ యుద్ధ నౌకలు వస్తే దాడులు తప్పవని హెచ్చరించింది. చర్చలు విఫలం కావడానికి అమెరికానే కారణమని తేల్చి చెప్పింది. యూఎస్ పెట్టిన అసమంజసమైన డిమాండ్స్ కారణంగానే చర్చల్లో పీటముడి పడిందని పేర్కొంది. అణు కార్యక్రమం వదులుకునే దిశగా ఇరాన్ నుంచి స్పష్టమైన హామీలు రాలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు.

# వికసిత భారత్ లక్ష్య సాధనలో మినరల్స్ కూడా కీలకమే

-మొదటిపేజీ తరువాయి

ప్రపంచవ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్ ప్రాముఖ్యం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2047 వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో మినరల్స్ కీలకమని చెప్పుకొచ్చారు. మినరల్ రంగంలో ఆత్మనిర్భరత సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. సోమవారం హెచ్ఐసీసీలో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2వ విడత ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ వేలం, 7వ విడత క్రిటికల్ / స్ట్రాటజిక్ మినరల్ బ్లాక్స్ వేలం కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జియోపాలిటిక్స్, క్లైమేట్ మార్పు, ఆర్థిక భద్రతలో ఈ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఇప్పటివరకు 46 బ్లాక్స్ వేలం విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర మంత్రి వెల్లడించారు. 7వ విడతలో 19 బ్లాక్స్‌ల వేలం ప్రారంభమైందన్నారు. మినరల్ ఎక్స్‌లోరేషన్ లైసెన్స్ మొదటి విడత ప్రారంభమైందని.. త్వరలోనే 11 బ్లాక్స్‌లకు రెండో విడత లైసెన్స్ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో 2 వెనేడియం, టైటానియం బ్లాక్స్ సిద్ధం చేసినట్లు మంత్రి ప్రకటించారు. మైనింగ్ కార్యకలాపాలను వేగవంతం చేయడం కోసం చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. రాష్ట్రాలు స్వతంత్రంగా వేలం నిర్వహించే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. పర్యావరణ అనుమతుల ప్రక్రియను సరళీకరించడం, 24 మినరల్స్‌పై కస్టమ్స్ డ్యూటీ రద్దు చేయడం, త్వరగా ఉత్పత్తి ప్రారంభించే కంపెనీలకు ప్రోత్సాహకాలు అందించడం వంటి చర్యలు తీసుకోనున్నట్లు కిషన్ రెడ్డి వివరించారు. స్క్రాప్ నుంచి మినరల్స్ రీసైక్లింగ్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. విదేశాల్లో మైనింగ్ ప్రయత్నాలు చేపట్టామని తెలిపారు. రక్షణ రంగం, ఎలక్ట్రిక్ వెహికల్స్, గ్రీన్ ఎనర్జీకి క్రిటికల్ మినరల్స్ కీలకమని.. ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారత్‌ను గ్లోబల్ మైనింగ్ లీడర్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# మహిళా రిజర్వేషన్ల పై విమర్శలు తగవు

-మొదటిపేజీ తరువాయి

మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌ను దేశ ప్రజలు స్వాగతిస్తున్నారని ఎన్డీయే కూటమి పార్టీల నేతలే చెబుతున్నారని బిజెపి ఎంపి డికె అరుణ అన్నారు. మహిళా రిజర్వేషన్ అంశానికి ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇస్తూనే డీలిమిటేషన్‌పై విమర్శలు చేస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విమర్శలు చేయడం సరికాదని ఆమె వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రంగా స్పందించారు. మహిళా రిజర్వేషన్లు, పార్లమెంటు, అసెంబ్లీలలో మహిళల ప్రాతినిధ్యం పెంచడానికి సాయపడుతుందని డీకే అరుణ తెలిపారు. మహిళా రిజర్వేషన్ల అంశంపై రాజకీయం చేయవద్దని ప్రతిపక్ష పార్టీలకు ఆమె సూచించారు. ఈ రిజర్వేషన్ల ద్వారా చట్టసభల్లో మహిళలకు సమాన అవకాశాలు లభిస్తాయని, దీనికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మద్దతును అవసరమని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఇలాంటి చట్టాలు మహిళలకు చాలా మేలు చేస్తాయని ఎంపీ తెలిపారు. రిజర్వేషన్లతో చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుందని డీకే అరుణ అన్నారు. అలానే డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజనపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేదన్నారు. తాము కూడా దక్షిణాదిలోనే ఉన్నామని, అన్యాయం జరగనివ్వబోమని చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరుగుతుందని, ఈ ప్రక్రియకు రెండేళ్ల సమయం పడుతుందని అన్నారు. డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్లను రాజకీయం చేయొద్దని కాంగ్రెస్‌ను కోరుతున్నాని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారాన్ని రేవంత్‌కే వదిలేస్తున్నాని కిషన్‌రెడ్డి అన్నారు.

# ఐటి ఉద్యోగుల భద్రత పై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

నాసిక్‌లో జరిగిన 'లవ్ జిహాద్' ఆరోపణల కేసు నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు, వేధింపులు, రహస్య నెట్‌వర్క్‌ల ప్రభావం ఉండకూడదని తెలిపారు. హైదరాబాద్‌లో లక్షలాది మంది ఐటీ ఉద్యోగులు ఉన్నందున వారి పని వాతావరణం కేవలం కెరీర్ అభివృద్ధికి మాత్రమే పరిమితం కావాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి బండి సంజయ్ కొన్ని కీలక సూచనలు చేశారు. అన్ని ప్రధాన ఐటీ కంపెనీల హెచ్‌ఆర్ బృందాలతో తక్షణ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఉద్యోగుల భద్రతపై స్పష్టమైన విధానాలు రూపొందించాలని అన్నారు. ఉద్యోగుల ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ కేసును కూడా దాచిపెట్టకూడదని చెప్పుకొచ్చారు. ఉద్యోగులు కార్యాలయాల్లో స్వేచ్ఛగా, భద్రతతో పనిచేసే వాతావరణం ఉండాలని బండి సంజయ్ కుమార్ సూచించారు. ఏ రకమైన ఒత్తిడి, వేధింపులు, దోపిడీకి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అలాగే, బాధితులు ఒంటరిగా ఉండకుండా వారికి తగిన రక్షణ, మద్దతు అందించాలని సూచించారు. పలువురు ఉద్యోగులు ఇప్పటికే కార్యాలయాల్లో జరిగిన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక సంకేతాలను ప్రభుత్వం, కంపెనీలు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఐటీ కంపెనీల యాజమాన్యాలు, హెచ్‌ఆర్ విభాగాలు ఉద్యోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని బండి సంజయ్ కుమార్ కోరారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా, వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాసిక్ కేసు నేపథ్యంలో వచ్చిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఐటీ రంగ భద్రతపై చర్చను మరింత పెంచాయని తెలిపారు. ఉద్యోగుల రక్షణ, కార్యాలయాల్లో పారదర్శకత, ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం వంటి అంశాలు ఇప్పుడు కీలకంగా మారాయని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో కుమ్మర మేధావుల సదస్సు ఘనంగా నిర్వహణ

**కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక)**





మట్టిమనుషులు నరసింహా ఆధ్వర్యంలో నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌లో కుమ్మర మేధావుల సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు భారీగా హాజరై సదస్సును విజయవంతం చేశారు. ఈ సదస్సులో ఉత్తరప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలు అంజు దేవి, కర్నూలు రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి. పుల్లయ్య, ఆంధ్రప్రదేశ్ కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐలాపురం శ్రీనివాస్ భాస్కర్, ఐలాపురం రాజా, కర్నూలు గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, ఏపీ శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్, రిటైర్డ్ డీజీపీ జె. పూర్ణ చంద్రరావు, సినీ కళాకారుడు వెంకట అప్పారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్‌కు చెందిన నరేష్, తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం మహిళా అధ్యక్షురాలు, న్యాయవాది మల్లెల ఉషారాణి, తెలంగాణ జనసమితి రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం, రాచకొండ వెంకన్న, ప్రొఫెసర్ పిడిశెట్టి శంకర్ తదితరులు హాజరయ్యారు. మీడియా ప్రతినిధులుగా టీవీ9 సత్య, ఈనాడు జర్నలిస్టులు, ఫార్మా కంపెనీ ఎండీ సంద్ర వెంకటయ్య, ఆకారం మల్లేష్, డీఆర్‌ఓ అశోక్, ఏఎస్పీ శ్రీనివాస్, ఆచేశ్వరరావు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా వైద్యులు, న్యాయవాదులు, ప్రొఫెసర్లు, పారిశ్రామికవేత్తలు, సినీ కళాకారులు, విద్యావేత్తలు మరియు ఇతర మేధావులు సదస్సులో భాగమయ్యారు. సదస్సులో కుమ్మర సమాజ అభివృద్ధి, విద్య, ఉపాధి అవకాశాలు, సామాజిక పురోగతి వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సమాజ ఐక్యతతో ముందుకు సాగితే మరింత అభివృద్ధి సాధ్యమని పలువురు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం కుమ్మర సమాజానికి దిశానిర్దేశం చేసే వేదికగా నిలిచింది.

# సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్








**-ఇంట్లో వేచి ఉన్న కుటుంబాన్ని తలచుకుని వాహనం నడపండి..**
**-రోడ్డు భద్రతా వారోత్సవాల్లో విప్ ఆది పిలుపు..**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13, తెలంగాణ పత్రిక**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరుకాగా, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతేలు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అందరితో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి రోడ్డు భద్రత పట్ల తన నిబద్ధతను చాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాహనదారులు తమ ఇంటి నుండి బయటకు వెళ్లే సమయంలో తమ కోసం వేచి చూసే కుటుంబ సభ్యులను గుర్తుంచుకోవాలని హితవు పలికారు.బైక్ పై వెళ్లేవారు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించడం ప్రాణరక్షణకు సోపానాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు కొంత ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని విప్ ధీమా వ్యక్తం చేశారు.గత పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కానీ తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపిందని తెలిపారు. తెలంగాణలో మాత్రమే ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, కోటి 15 లక్షల రేషన్ కార్డు దారులకు రూ. 5 లక్షల బీమా కల్పిస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రాన్ని గంజాయి రహితంగా మారుస్తున్నామని, యువత మత్తు వదిలి క్రీడల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పోలీసులు ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్ ను యువత వినియోగించుకోవాలని కోరారు. గతంలో గ్రామంలో సమస్యలు ఉంటే పెద్దమనుషులు సర్దిచెప్పేవారని, ఇప్పుడు కూడా అదే సామాజిక బాధ్యతను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

# హెల్మెట్ లేకుంటే గ్రామంలోకి ప్రవేశం లేదు





**-'అరివ్ అలైవ్' ప్రచారంలో భాగంగా ఆత్మకూరు, మలక్‌పేట గ్రామాల్లో అవగాహన**
**-ఆత్మకూరు సిఐ సంతోష్.**

**ఆత్మకూరు, ఏప్రిల్ 13:**

రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడాలని లక్ష్యంగా చేపట్టిన "అరివ్‌అలైవ్" ప్రచార కార్యక్రమం 4వ దశలో భాగంగా ఆత్మకూరు మరియు మలక్‌పేట గ్రామాల్లో సోమవారం స్థానిక సీఐ సంతోష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు తమ సిబ్బందితో కలిసి గ్రామస్తులతో ప్రమాణం చేయించి హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా హెల్మెట్ ధరించకపోవడం వల్లే జరుగుతున్నాయని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి, గ్రామంలోకి హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనదారులు ప్రవేశించకుండా "నో హెల్మెట్ నో ఎంట్రీ" అనే తీర్మానాన్ని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో గ్రామ సెక్రటరీ, సర్పంచ్ మరియు గ్రామ కమిటీ సభ్యులు పాల్గొని తీర్మానానికి మద్దతు తెలిపారు.గ్రామంలోకి వచ్చే ప్రధాన ప్రవేశ, నిష్క్రమణ మార్గాల వద్ద "నో హెల్మెట్ నో ఎంట్రీ" హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. గ్రామంలోకి వచ్చే ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాల్సిందేనని గ్రామ పెద్దలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకున్నారు. ప్రమాదాల నివారణ కోసం ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల్లో తరచూ నిర్వహించాలని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. గ్రామ స్థాయిలో తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, ఉప సర్పంచ్ భాషా బోయిన పైడిద్ద, సెక్రటరీ శ్వేత, మలకపేట సర్పంచ్ బుస , వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన





**-ప్రమాదాల నివారణే లక్ష్యం: కలెక్టర్ అంకిత్**

**చుంచుపల్లి, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక):**

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సోమవారం చుంచుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుంచి ప్రారంభమైన 99 రోజుల కార్యక్రమంలో ప్రతి వారం విభిన్న అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, డీ-అడిక్షన్, కౌన్సిలింగ్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. గ్రామసభల ద్వారా ప్రజలను భాగస్వాములుగా చేస్తూ అవగాహన పెంచుతున్నామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతిరోజూ అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్ల గుర్తింపు, రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు, ప్రమాద ప్రాంతాల్లో జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అంబులెన్స్ సేవలు, సమీప ఆసుపత్రుల కనెక్టివిటీపై కూడా సమీక్ష చేస్తున్నామని చెప్పారు. పాఠశాల విద్యార్థుల ద్వారా కుటుంబాలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించవచ్చని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే ప్రమాద రహిత జిల్లాను సాధించగలమని తెలిపారు. "నో హెల్మెట్ -- నో ఎంట్రీ" వంటి చర్యలను అమలు చేయాలని సూచించిన ఆయన, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అవగాహన ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్థులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్పంచ్ భూక్య శాంతిశ్రీ, తహసీల్దార్ నాగరాజు, పంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు, రవాణా, పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో చిరుధాన్యాలపై అవగాహన



**పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13 .**

పోతంగల్ మండలంలోని హంగర్గ గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ కొమరవ్వ ఆధ్వర్యంలో గర్భిణీలకు బాలింతలకు అంగన్వాడి పిల్లల తల్లులకు పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా సూపర్వైజర్ కొమరవ్వ మాట్లాడుతూ.... స్థానికంగా గ్రామాలలో సేంద్రీయ ఎరువులతో పండించే ఆకుకూరలను కూరగాయలను గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని సూచించారు.తల్లులు పిల్లలకు ఆకుకూరలకు అధికంగా తినిపించినచో వారు శారీరకంగా ఎదుగుతారన్నారు . అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం బాలామృతం కోడిగుడ్లు చిన్నారులకు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కొమరవ్వ టీచర్ స్వరూప చిన్నారుల తల్లులు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.


## రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేసిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో కలపాలని డిమాండ్ చేస్తూ భద్రాచలంలో నిర్వహిస్తున్న సమరభేరి కార్యక్రమంలో పాల్గొనటానికి జిల్లాకు విచ్చేసిన రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిని జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం పాల్వంచ నవభారత్ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ పుష్పగుచ్ఛం అందజేసి ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై స్వల్పంగా చర్చించారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కాలని పాదయాత్ర'



**చండూరు, తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13:**

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కాలని కాంక్షిస్తూ, ఆయన వీరాభిమాని, నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన ముష్టిపల్లి లింగస్వామి చేపట్టిన పాదయాత్ర ఉత్సాహంగా కొనసాగుతోంది. ముష్టిపల్లి గ్రామం నుండి నల్గొండ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర దేవస్థానం వరకు ఈ యాత్ర సాగుతోంది.లింగస్వామి చేపట్టిన ఈ పాదయాత్ర సోమవారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. చండూరు మండల కేంద్రానికి చేరుకున్న యాత్రకు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ కోడి వెంకన్న సుష్మ,, ఘన స్వాగతం పలికి, తన సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజగోపాల్ రెడ్డి, సేవలను గుర్తించి అధిష్టానం ఆయనకు తగిన గుర్తింపు ఇవ్వాలని ఆకాంక్షించారు.రాజగోపాల్ రెడ్డి, మంత్రి పదవి ఇచ్చేలా కాంగ్రెస్ అధిష్టానం మనసు మారాలని కోరుతూ.. లింగస్వామి చెరువుగట్టు గుట్టపైకి మోకాళ్ల ద్వారా వెళ్లి స్వామివారిని దర్శించుకోనున్నారు. తన నాయకుడిపై ఉన్న అచంచలమైన అభిమానంతో ఆయన ఈ కఠినమైన మొక్కును చెల్లించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో లతీఫ్ పాషా, సరికొండ వెంకన్న, మహమ్మద్ జానీ, యాదగిరి మరియు పలువురు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కాలని నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన అనుచరులు, అభిమానులు ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో తమ మద్దతును తెలుపుతున్నారు.

తెలంగాణ పత్రిక



## పురానిపేట పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 13

పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా ఈరోజు చివరి పరీక్ష నేపథ్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురానిపేట లోని పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పరీక్షలు నిబద్ధతతో, భాద్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సోమవారం నాటితో పదవ తరగతి పరీక్షలు పూర్తవుతున్నందున సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.అందరు ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డిఈవో కె.రాము , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో సత్తా చాటిన బీర్కూర్ విద్యార్థిని

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13.



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని బీర్కూర్ గ్రామానికి చెందిన నిరడీ రవళిక హైదరాబాద్ శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం కు గాను ఇటీవల విడుదలయినా ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితల్లో బైపిసి గ్రూప్ లో 1000 మార్కులకు గాను 970 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి లోనే మంచి మార్కులు సాధించి స్టేట్ ర్యాంకర్ గా పెరుగంచినందుకు గాను బీర్కూర్ లో రవళిక తల్లితండ్రులు నిరడీ శ్రీనివాస్, నిరడీ గంగామణిలు మరియు బంధుమిత్రులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తపరిచి హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు కాలనీ వాసులు రవళికకు అభినందిచారు.

## గంభీరావుపేటలో ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ స్కూల్ వద్ద అంగన్వాడి కేంద్రంలో సోమవారం ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తల్లులు, సంరక్షకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా లభించే ఆహార పదార్థాలు,చిరుధాన్యాలతో ఆరోగ్యకరమైన వంటకాల ప్రదర్శన నిర్వహించారు. ఆంగన్‌వాడీ టీచర్లు తల్లులకు పోషక విలువలతో కూడిన వంటకాలను తయారు చేసే విధానాన్ని వివరంగా చూపించారు. అనంతరం తల్లులు, సంరక్షకుల మధ్య వంటల పోటీలు నిర్వహించి వారి ప్రతిభను ప్రోత్సహించారు. కార్యక్రమంలో భాగంగా పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ, ప్రతి వంటకంలో ఉపయోగించిన పదార్థాల పోషక విలువలను వివరించారు. సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని మహిళలు చిన్నారుల ఆరోగ్య అభివృద్ధి లక్ష్యంగా ఈ పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సూపర్ వైజర్ వనిత తెలిపారు ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ-నర్సయ్య గౌడ్ ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, పిట్ల శ్రీమతి నేతికుంట వరలక్ష్మి, ఎగదండి స్వామి, రెడ్డి మల్ల రాజనర్సు, గ్యార దేవరాజ్ ఎగదండీ అర్జున్ అంగన్‌వాడీ టీచర్లు శ్రావణి,భాగ్య, రాధమ్మ, శోభ, ఆయాలు,తల్లులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13

సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్వంచ మండలంలోని బోల్లారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలించి, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమగ్రంగా ఆరా తీశారు. తనిఖీలలో భాగంగా పరీక్ష హాళ్లలో విద్యార్థుల కూర్చునే విధానం, ప్రశాంత వాతావరణం, తగిన వెలుతురు, తాగునీటి సదుపాయం, విద్యుత్, ఫ్యాన్లు, శుభ్రత వంటి మౌలిక వసతులను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి సరైన దూరం పాటిస్తూ కూర్చునేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష సమయంలో ఎటువంటి అంతరాయాలు లేకుండా అన్ని ఏర్పాట్లు సమర్థంగా ఉండాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రంలో ప్రశ్నపత్రాల పంపిణీ, సమాధాన పత్రాల సేకరణ, భద్రపరిచే విధానం వంటి అంశాలను పరిశీలించి, పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, నిష్పక్షపాతత పాటించాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని, మాల్ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఇన్విజిలేటర్లు, సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని, విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తూ సహాయకరంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రత్యేకంగా విద్యార్థులు ఒత్తిడికి లోనవకుండా, ఆత్మవిశ్వాసంతో ప్రశాంతంగా పరీక్షలు రాసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ తనిఖీలు కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ -- అ లైవ్ కార్యక్రమాల గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అంకిత్





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించనున్న "అరైవ్ -- అ లైవ్" కార్యక్రమాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని తెలిపారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో మానవ తప్పిదాలే ప్రధాన కారణమవుతున్నాయని పేర్కొంటూ, వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. "అరైవ్ -- అ లైవ్" కార్యక్రమాల ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లు పెంపొందించడం, ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించడం లక్ష్యమని వివరించారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, అధిక వేగంతో వాహనాలు నడపకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకుండా ఉండడం వంటి భద్రతా చర్యలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. యువత ముఖ్యంగా ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాల భాగంగా గ్రామసభలు, అవగాహన ర్యాలీలు, పాఠశాలలు కళాశాలల్లో ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు, డ్రైవర్లకు శిక్షణ శిబిరాలు, ప్రజలకు అవగాహన కల్పించే వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ , సిబ్బంది ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ కు వినతి పత్రం అందజేత





-గూడూరు పట్టణ గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్13(తెలంగాణ పత్రిక

మహబూబాబాద్ జిల్లా, గూడూరు పట్టణ గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, గౌడ కుల సమస్యలపై అలాగే సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపనకు స్థల సేకరణకు, గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, ఉప సర్పంచ్ చంటి స్వామీలకు కలిసి వినతి పత్రాన్ని అందజేయడంతో పాటు, వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో గౌడ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కప్పల అనిల్ కిషోర్ గౌడ్, ఉపాధ్యక్షుడు పానుగంటి రామకృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి పానుగంటి అజయ్ కుమార్ గౌడ్, కార్యదర్శి పూల రంజిత్ గౌడ్, కోశాధికారి పూజారి సందీప్ గౌడ్ లతో పాటు, కార్యవర్గ సభ్యులు సమ్మెట చాణక్య గౌడ్, భీమగాని వేణు గౌడ్, పుల్లూరి భాస్కర్ గౌడ్, గౌరవ సలహాదారులు మేరుగు మల్లయ్య గౌడ్ , పానుగంటి వీరస్వామి గౌడ్, పొన్నం వెంకన్న గౌడ్, బుర్ర జోగులు గౌడ్, ముంజ సదానందం గౌడ్ , గ్రామ పెద్దలు భీరం శ్రీపాల్ రెడ్డి, డాక్టర్ ఓర్సు రాజేందర్, ఎండి. రసూల్, పేరాల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

-ఆటో డ్రైవర్ ని అభినంధించిన ఎస్.ఐ

తెలంగాణ పత్రిక జహీరాబాద్ (ప్రతినిధి) ఏప్రిల్ 13,

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని గాంధీ నగర్ లో జ్యోతి అనే మహిళా నివాసం ఉంటుంది. సోమవారం మధ్యాహ్నం సుమారు 2గంటల సమయంలో పని నిమిత్తం రామ్ నగర్ లో ఆటో ఎక్కి జహీరాబాద్ బస్టాండ్ దగ్గర వచ్చి దిగి వెళ్ళిపోయింది. కొద్దిసేపటి తరువాత జ్యోతి అనే మహిళ తాను మర్చిపోయిన పర్సులో మొబైల్ ఫోన్ మరియు రెండు మాసాలా బంగారం ఉందని పోలీస్ లతో తెలియచేసింది.అనంతరం ఆటో డ్రైవర్ మహమ్మద్ సలాద్దీన్ సత్వర్ గ్రామ వాసి అయిన అతను ఆటో సీటులో వెనకాల ఎవరో తన ఆటో లో పర్సు మర్చిపోయారనే విషయాన్నీ గమనించి దగ్గర లో ఉన్న జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఎస్.ఐ వినయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఆటోలు మర్చిపోయిన వస్తువులు ఆటో డ్రైవర్ పోలీస్ వారికి తెలియ చేసారు. ఈ విషయాన్ని తెలుసుకొన్న పోలీసులు ఆమెను పిలిచి పర్సును మరియు అందులో ఉన్న మొబైల్ ఫోన్,రెండు మాసాల బంగారం అప్పగించారు. అనంతరం ఎస్.ఐ వినయ్ కుమార్ గారు సలాద్దీన్ నిజాయితీ మెచ్చుకొని అతనిని శాలువాతో సత్కారించి ఇలాగే సమాజంలో




ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఉండాలని అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్ డీ వేణు





**-అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి**

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక )

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుసమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ధర్మారం మండలం కట్కనపల్లి గ్రామానికి చెందిన ఎం.డి.ఖాసిం గ్రామ శివారులో సర్వే నెంబర్ 1211/2 లోని 14 గుంటల భూమి ఆన్ లైన్ లో వేరే పెరు మీద ఉందని, అది తమ పేరు పై మళ్లీ రిజిస్టర్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ధర్మారం కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన గండు రాజయ్య వీ.ఎస్.బి బ్రిక్స్ నుండి దుమ్ము ధూళి బూడిద తమ వ్యవసాయ భూమిలోకి వచ్చి కూరగాయల తోటలో పంట నష్టం కలుగుతుందని చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.జూలపల్లి మండలం కుమ్మంకుంట గ్రామానికి చెందిన తమ్మననేని మధుకర్ యాదవ్ తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో రేకుల షెడ్డు నిర్మాణానికి అనుమతించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన ఏరైవ్ ఏలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష









**-రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత**
**-ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌ను వినియోగిస్తే ప్రాణాలు కాపాడవచ్చు**
**-ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలిస్తే రూ.25 వేల ప్రోత్సాహకం**
**-గోల్డెన్ అవర్‌లో చికిత్సకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం**
**-ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స**

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక )

ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌ను సద్వినియోగం చేసుకుంటే ప్రాణాలను రక్షించవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన ఏరైవ్ - ఏలైవ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, హిట్ అండ్ రన్ కేసులు , ఇతర రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు ప్రభుత్వం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నదని తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో సుమారు 30 మంది బాధితులకు ఈ సహాయం అందించినట్లు పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు బాధితులను ఆసుపత్రికి తరలిస్తే పోలీస్ కేసుల్లో చిక్కుకుంటామనే అపోహలు ప్రజల్లో ఉన్నాయని, అలాంటి భయాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించిన వారికి రహ వీర్ పథకం క్రింద రూ.25 వేల ప్రోత్సాహకం అందజేయనున్నట్లు తెలిపారు.ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంట గోల్డెన్ అవర్‌గా ఉండి, ఈ సమయంలో సరైన వైద్యం అందిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. గోల్డెన్ అవర్‌లో చికిత్స అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందించనున్నట్లు వెల్లడించారు. ఈ పథకాలు త్వరలో అమల్లోకి రానున్నాయని తెలిపారు.రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ,ప్రతి ఇంటిలో పిల్లలకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భషిరోద్దీన్, ట్రాఫిక్ ఏ.సి.పి.శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన

## వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా వెంటనే డబ్బులు అందించాలి

**-జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్13, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు అందించాలని ఈరోజు,జిల్లా కేంద్రంలో సహారా బాధితులతో,ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ మాట్లాడుతూ సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో అవసరాలకు ఉపయోగపడతాయని, అధిక వడ్డీ వస్తుందని ఈ ప్రాంత ప్రజలు వివిధ పద్ధతులలో పొదుపు చేసుకోవడం జరిగింది. కానీ 2023 నవంబర్ నెలలో సహారా గ్రూప్ అధినేత సు భ్రత రాయ్ మరణించిన తర్వాత కంపెనీ మూతపడడంతో డబ్బులు డిపాజిట్ చేసిన గడువు ముగిసిన తర్వాత కూడా డిపాజిటర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో కోర్టులో కేసు వేయగా సుప్రీంకోర్టు 2023 మార్చి 29 తేదీన ఈ కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అట్టి కంపెనీ యొక్క ఆస్తులను జప్తు చేసి ఒక సంస్థ ద్వారా డబ్బులు జమ చేసిన వారందరికీ ఒక సంవత్సరంలోపు చెల్లించాలని ఆదేశించడం జరిగింది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బాధితుల డిపాజిట్ చేసిన డబ్బులు ఇవ్వకుండా అనేక నిబంధనలు, షరతులు పెడుతూ బాధితులను ఇబ్బంది గురిచేస్తుంది. డబ్బులు డిపాజిట్ చేసిన వారందరూ సహారా ఆఫీసులో చుట్టూ తిరిగి విసిగి వేసారి పోయారని, ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ వెంటనే అందించాలని సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి, సహారా బాధితులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి మూసం రమేష్, కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, జవాజి విమల, కమిటీ సభ్యులు గురి జాల శ్రీధర్, సూరం పద్మ, అన్నల్ దాస్ గణేష్, గుండు రమేష్, సబ్బాని చంద్రకాంత్, మరియు సహారా బాధితులు పాల్గొన్నారు.

# వద్ది భవిత కు ఘన సన్మానం

**-గుండం గ్రామానికి వన్నె తెచ్చిన భవిత**



పెద్ద గూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడెం మండలం గుండం గ్రామానికి చెందిన, వద్ది రమ, సోమయ్య ల కూతురు, వద్ది భవిత ఎం జె పి. కళాశాల ఆరెపల్లి హనుమకొండలో చదువుతూ... ఇంటర్ రెండవ సంవత్సరంలో 1000 కి 982 మార్కులు సాధించి అద్భుతమైన ప్రతిభను కనబరిచింది. ఈ విజయాన్ని గుర్తించిన గ్రామ పెద్దలు, బిట్ల శ్రీనివాస్, బెల్లం సంపత్, లక్కాకుల రాజు, కొట్టే సోమయ్య, వారణాసి గోపాల్, మైదం వెంకన్నలు ఆమెను ఘనంగా సన్మానించారు. తదానంతరం వారు మాట్లాడుతూ.. ఇంకా ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని, గుండం గ్రామానికి ఉన్నతమైన స్థానాన్ని, ప్రత్యేకమైన గుర్తింపును తీసుకురావాలని, వద్ది భవితను, వారి తల్లిదండ్రులు వద్ది రమ సోమయ్య లను అభినందించుతూ.. కొనియాడారు.

## పొన్నాలపల్లె లో సిసి రోడ్డును ప్రారంభించిన సర్పంచ్ పొన్నాల మహేష్

**-హాజరైన బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పొన్నాల పల్లి గ్రామంలో సిసి రోడ్డును గ్రామ సర్పంచ్ పొన్నాల మహేష్ ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్ హాజరయ్యారు ముందుగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా పొన్నాలపల్లి గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల కేటాయించగా పనులు పూర్తి చేసుకొని ప్రారంభించడం జరిగిందని మహేష్ తెలిపారు ఈ సందర్భంగా బండి సంజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ పొన్నాల పల్లె గ్రామ అభివృద్ధి నిధులు కేటాయించుటకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి కి నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న సంజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు భవిష్య వాణి సుజాత బిక్షపతి ప్రొఫెసర్ కనకరాజు నాయకులు దేవరాజు దేవేందర్ యాదవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో బాలికకు తీవ్ర గాయాలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:ఏప్రిల్ 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం మాసంపల్లి గ్రామంలో, కావ్యశ్రీ 9 సంవత్సరాలు గల చిన్నారి, ఇంటి స్లాబ్‌పై ఆడుకుంటూ.. ప్రమాద వశాత్తు విద్యుత్ మెయిన్ లైన్ వైర్లను తాకింది. ?విద్యుత్ షాక్‌కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లిన చిన్నారిని చూసి, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు. ఈ సమాచారం అందిన వెంటనే 108 పైలట్ గోవర్ధన్, ఈఎంటి. రాంబాబు ఘటనా స్థలానికి చేరుకొని, పాపకు ప్రాథమిక చికిత్స అందిస్తూ.. మెరుగైన వైద్యం కోసం అత్యవసరంగా నర్సంపేట ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది

**-మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 13



జగిత్యాల నేతాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థి అరికల మధు 869 మార్కులు సాధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రథమ స్థానం పొందిన సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కృషి, క్రమశిక్షణతో ఉన్నత విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే విద్యార్థుల అభివృద్ధికి మున్సిపాలిటీ తరపున ఎల్లప్పుడూ మద్దతు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చీటీ లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్ సింగం భాస్కర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయ పతనానికి నిదర్శనం

**-టీడీపీ నేత కందుకూరి నరేష్ ఆగ్రహం**



ఆత్మకూర్ :ఏప్రిల్ 13, (తెలంగాణ పత్రిక):

తాటిపర్తి జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ పతనానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్ తీవ్రంగా విమర్శించారు. బాధ్యత గల నాయకుడు మాట్లాడే విధంగా కాకుండా, రాజకీయ విలువలు మరియు సంస్కృతికి విరుద్ధంగా జీవన్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకప్పుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాజకీయంగా ఎదిగి, తెలుగుదేశం పార్టీ ఇచ్చిన అవకాశాలతో ప్రజల్లో గుర్తింపు పొందిన జీవన్ రెడ్డి, ఈరోజు అదే నాయకుడిపై విమర్శలు చేయడం కృతఘ్నతకు పరాకాష్ట అని నరేష్ అన్నారు. రాజకీయంగా ఎదిగిన వేదికను తక్కువ చేసి మాట్లాడడం, తన గురువులను అవమానించడం వ్యక్తిత్వ దౌర్భాగ్యానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీలు మారడం మీ స్వేచ్ఛ కావొచ్చని, కానీ తాను ఎదిగిన మూలాలను అవమానించడం మీ హక్కు కాదని స్పష్టం చేశారు. తాత్కాలిక రాజకీయ లాభాల కోసం దేశవ్యాప్తంగా అభివృద్ధి, పరిపాలనలో ముద్ర వేసిన నాయకుడిని లక్ష్యంగా చేసుకోవడం చౌకబారు రాజకీయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయ నీతి, నైతికతలకు విరుద్ధమని నరేష్ అన్నారు. నారా చంద్రబాబు నాయుడు దేశంలో విజన్ (దూరదృష్టి), అభివృద్ధి, పరిపాలనలో ఆదర్శ నాయకుడిగా నిలిచారని పేర్కొంటూ, అలాంటి నాయకుడిపై విమర్శలు చేసే ముందు మీ స్థాయి, మీ రాజకీయ చరిత్రను గుర్తు పెట్టుకోవాలని జీవన్ రెడ్డికి హెచ్చరించారు. ఇకపై ఇలాంటి బాధ్యతారాహిత్య, అప్రజాస్వామ్య వ్యాఖ్యలు కొనసాగితే తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ప్రజలు తీవ్రంగా ప్రతిస్పందిస్తారని కందుకూరి నరేష్ స్పష్టం చేశారు.

# కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**-ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో రాజేందర్**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రాజేందర్ గ్రామ సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మేడ భాస్కర్ మండల బీసీల అధ్యక్షులు గుర్రం రాజా గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి అజామ్ జిల్లా వ్యవసాయ ప్రధాన కార్యదర్శి దమ్మ శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ఎలుక రాజు పెద్దూరు గణేష్ సీనియర్ నాయకులు ఎండి ఈదుల్ కుకునూరు రాజనర్సు గ్రామ సెక్రెటరీ సాయి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మేడ భాస్కర్ గ్రామ పాలకవర్గం తో కలిసి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు గృహప్రవేశం చేసిన లబ్ధి దారురాలు రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక సర్పంచికి గ్రామపంచాయతీ పాలకవర్గానికి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గూడూరు నియోజక వర్గాన్ని, ఆదివాసీ నియోజక వర్గంగా ప్రకటించాలి!

**-సీపీఐ(ఎం ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమటీ డిమాండ్**

**-గూడూరు తహసిల్దార్ కు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ధనసరి గోపన్న ఆధ్వర్యంలో మెమోరాండం అందజేత**

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్13(తెలంగాణ పత్రిక



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం. డిలిమిటేషన్ పద్ధతిలో తెలంగాణ రాష్ట్ర నూతన నియోజక వర్గాల పునర్విభజన బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టింది. కొత్త నియోజక వర్గాలను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఉన్న నేపథ్యలో, పాత తాలూకా, సమితిగా గతంలో పరిపాలనను అందిచిన గూడూరును నియోజక వర్గంగా ఏర్పాటు చేయాలని, అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా, గూడూరు మండల కేంద్రంగా జెఏసి ఏర్పడింది. ఈ జేఏసీ లో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ కూడా ఉంది. గూడూరు నియోజక వర్గ సాధన కమిటీ సమావేశంలో, గూడూరు నియోజక వర్గాన్ని ఆదివాసీ నియోజక వర్గంగా ఏర్పాటు చేయాలని, మా పార్టీ వైఖరిని స్పష్టం చేసింది. మా వైఖరిని పరిగణలోకి తీసుకోకుండా, నాన్ ఏజెన్సీ మండలాలను కలిపి గూడూరు నియోజక వర్గం చేయాలని ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇటీవలే నుండి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న క్రమంలో, దేశ వ్యాప్తంగా అసెంబ్లీ, పార్లమెంట్ నియోజక వర్గాలు పెంచాలనే ప్రతిపాదనలు చేశారు. నేడు కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లుకు ఆమోదం తెలిపింది. అంతేకాకుండా మహిళా బిల్లు (ముసాయిదా) కు కూడా కేబినెట్ భేటీలో పచ్చజెండా ఊపి, ఆమోద ముద్ర వేసింది. ఏతువాద దేశంలో, రాష్ట్రాల లో తన సొంత ఎజెండాను బిజెపి కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చేందుకు పూనుకుంటున్నది. ఇందు కోసం ఏప్రిల్ 16 నుండి 18 దాకా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు కూడా నిర్వహించ బోతుంది. ఈ నేపథ్యంలో న్యాయ బద్దంగా నియోజక వర్గాలను ఏర్పాటు చేసుకునే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలు తీసుక రావాలని, ఇందులో భాగంగా ఏజెన్సీ మండలాలను, మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు లో కలిపి, గూడూరును ఆదివాసీ నియోజక వర్గంగా ప్రకటించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ డిమండ్ చేస్తుంది. గూడూరు నియోజక వర్గం ఏర్పాటు వల్ల వెనుక బాటుకు గురైన ఆదివాసీల అభివృద్ధికి దోహద పడుతుంది. అంతేకాకుండా ఈ ప్రాంతంలో 80 శాతం మంది ఆదివాసీలే నివసిస్తున్నారు. అంటే 80 శాతం ఓట్లు ఆదివాసీలవే . అందులో 60 శాతం మంది ఆదివాసీలు పోడు వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు. వందల వేల సంవత్సరాలుగా ఆదివాసీ ప్రజలు అక్షరాస్యతకు దూరమయ్యారు. అభివృద్ధికి నోచుకోలేదు. విద్య, వైద్యంతో పాటు వ్యవసాయ రంగం కూడా వెనకబాటుకు గురౌతు వచ్చింది. రోడ్లు, విద్యుత్తు, పాటశాలలు, కళాశాలలు, వైద్యశాలలు, పరిపాలన వ్యవస్థలు ఇతర విభాగాలు అలసత్వానికి గురౌతున్నాయి. ఆదివాసీల అటవీ ఉత్పత్తుల సేకరణ - మార్కెట్ - ధరల నిర్ణయంలో ఐటిడిఏ విభాగంలో వెనకబాటు తనం ఉన్నది. రాజ్యాంగంలో పొందుపరిచిన షెడ్యూల్డు 5, 6 ను దృఢంగా అమలు చేయాలి. 1/70, పెసా, అటవీ హక్కుల పరిరక్షణ చట్టం 2006 ను కూడా పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదనే ఉన్నది. ఈ నియోజక వర్గంలో గూడూరు, పాకాల కొత్తగూడ, గంగారం, గార్ల, కేసముద్రం మండలాల ను కలిపి, గూడూరు నియోజక వర్గాన్ని ఆదివాసీ ప్రాంత నియోజక వర్గంగా ప్రకటించాలని, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ ప్రతిపాదనను ఏప్రిల్ 1 న జెఏసి రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పై విధంగా పార్టీ వైఖరిని స్పష్టం చేసింది. పైన పేర్కొన్న విధంగా గూడూరు నియోజక వర్గంను ఆదివాసీ నియోజక వర్గంగా, ప్రభుత్వం ప్రకటించేలా ఆదివాసీ ప్రజానీకం పెద్ద ఎత్తున ఉద్యమం కొనసాగించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ పిలుపునిస్తున్నది. పైన పేర్కొన్న విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా, గూడూరు తహసిల్దారు నిమ్మతోట నాగ భవాని, గూడూరు నియోజక వర్గంను ఆదివాసీ నియోజక వర్గంగా ఏర్పాటు చేసి, ప్రకటించేలా బాధ్యత తీసుకోవాలని, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ధనసరి గోపన్న ఆధ్వర్యంలో, పార్టీ నాయకత్వం మూకుమ్మడిగా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ ధనసరి గోపన్న, అఖిల భారత రైతు కూలి సంఘం ( ఏఐకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధ బోయిన జీవన్, ప్రగతి శీల యువజన సంఘం (ఈ వైఎల్) రాష్ట్ర నాయకుడు జోగా రణధీర్, ప్రగతి శీల యువజన సంఘం (ఈవైఎల్) జిల్లా నాయకుడు వల్లెపు సాంబరాజు, ఏఐకేఎంఎస్. నాయకులు కాసర్ల లక్ష్మయ్య, ఐతా శ్రీరాములు, జిట్టే బోయిన రామచంద్రు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు గుండె శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండల విద్యాధికారిని గా బాధ్యతలు చేపట్టిన ఆడెపు సుజాత









పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్13(తెలంగాణ పత్రిక

మహబూబాబాద్ జిల్లా, సోమవారం రోజున గూడూరు మండల విద్యాశాఖ అధికారిని గా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( బాలికలు) గూడూరు కు చెందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఆడెపు సుజాత నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. తదానంతరం మాట్లాడుతూ.. మండలంలోని అన్ని పాఠశాల లను బలోపేతం చేస్తూ... విద్యారంగంలో మన గూడూరు మండలం ముందుండే విధంగా కృషి చేస్తానని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండలానికి సంబంధించిన అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శిలు వారితో పాటు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు. గూడూరు మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బందితో పాటు మండలంలోని వివిధ కాంప్లెక్స్ సీఆర్పీలు కూడా పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి దీక్ష

**-రిటైర్డ్ ఉపాధ్యాయులకు బకాయిలు తక్షణ చెల్లింపు డిమాండ్**

కొత్తగూడెం, ఏప్రిల్ 13:(తెలంగాణ పత్రిక)



ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ పీఆర్‌టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ సమీప చిల్డ్రన్స్ పార్క్ ఎదుట రెండు రోజులపాటు దీక్ష శిబిరం ఏర్పాటు చేసి నిరసన కార్యక్రమం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ముఖ్యంగా డీఏలు, వేతన సవరణ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ వంటి పలు ప్రధాన సమస్యలను ప్రస్తావించారు. వేతన సవరణను తగిన శాతంతో అమలు చేయాలని, పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా రిటైర్ అయిన ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని దీక్షలో పాల్గొన్న వారు గట్టిగా డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన తర్వాత కూడా తమ హక్కుల కోసం ఎదురుచూడాల్సి రావడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలని, సీనియారిటీ ఆధారంగా ప్రమోషన్లు కల్పించాలని కోరారు. వివిధ సంవత్సరాలలో నియమించబడిన ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని, కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సిబ్బందిని క్రమబద్ధీకరించాలని అన్నారు. సమగ్ర శిక్ష, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి న్యాయం చేయాలని, శారీరక విద్య ఉపాధ్యాయులకు పన్నెండు నెలల వేతనం అమలు చేయాలని, ఆరోగ్య కార్డులు, వైద్య సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. దీక్షలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాకపోతే విద్యా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని సంఘీభావం తెలిపారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# వేగం కన్నా ప్రాణం మిన్న రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ

భిక్కనూరు ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని స్థానిక ఎస్సై ఆంజనేయులు వారి సిబ్బందితో కలిసి గ్రామపంచాయతీ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి,పాలకవర్గ సభ్యులతో పాటు ఆశా కార్యకర్తలు, సీనియర్ నాయకులు అందరితో కలిసి రోడ్డు భద్రత అనేది ఒక క్లిష్టమైన సమస్య ఇది రోజువారి జీవితాలను ప్రభావితం చేస్తుంది, దీనిని పరిష్కరించడానికి అవగాహన కల్పిస్తూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు, వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలని, సిగ్నల్ జంపింగ్, అతివేగంతో వాహనాలు నడప రాదన్నారు, మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని సూచించారు,అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి సర్పంచ్ మల్లు గారి పద్మ

**-ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం ఎస్సై అనిల్ కుమార్**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట గ్రామపంచాయతీ ఆవరణలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాలు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు ఈసందర్భంగా సర్పంచ్ మల్లు గారి పద్మ మాట్లాడుతూ, మార్చి 6 నుంచి ప్రారంభమైన 99 రోజుల కార్యక్రమంలో ప్రతి వారం విభిన్న అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, డీ-అడిక్షన్, కౌన్సిలింగ్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. గ్రామసభల ద్వారా ప్రజలను భాగస్వాములుగా చేస్తూ అవగాహన పెంచుతున్నామని పేర్కొన్నారు ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతిరోజూ అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్కరూ



బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్ల గుర్తింపు, రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు, ప్రమాద ప్రాంతాల్లో జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అంబులెన్స్ సేవలు, సమీప ఆసుపత్రుల కనెక్టివిటీపై కూడా సమీక్ష చేస్తున్నామని చెప్పారు. పాఠశాల విద్యార్థుల ద్వారా కుటుంబాలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించవచ్చని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు"నో హెల్మెట్ -- నో ఎంట్రీ" వంటి చర్యలను అమలు చేయాలని సూచించిన ఆయన, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం



లేకపోవడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అవగాహన ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు అనంతరం రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లుగారి పద్మ ఎస్సై అనిల్ కుమార్ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి వార్డు సభ్యులు గ్రామపంచాయతీ అధికారులు పోలీస్ శాఖ అధికారులు అన్ని శాఖల సిబ్బంది వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత - అవగాహన సదస్సు





**-సీఐ ఆదిరెడ్డి, ఎస్సై**
**-అర్రివ్ అలీవ్ 2026 వారోత్సవాల**

చండూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13

చండూరు మండలంలో , రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల వల్లనే సాధ్యం కాదని, ఇందులో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అత్యంత కీలకమని చండూరు సిఐ ఆదిరెడ్డి ,అన్నారు. మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారానే ప్రాణ నష్టాన్ని అరికట్ట వచ్చని స్పష్టం చేశారు. ఈనెల 13 నుండి 18 వరకు ప్రత్యేక డ్రైవ్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఆదేశాల మేరకు, ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ' అర్రివ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ ఆరు రోజుల పాటు రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం తో పాటు, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు పేర్కొన్నారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ఇది పోలీసుల కోసం కాదు, మీ ప్రాణ రక్షణ కోసమేనని గుర్తించాలి. మద్యం సేవించి వాహనం నడపరాదు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని, మద్యం సేవించి వాహనం నడిపితే వాహనాల సీజ్ తో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చి తల్లిదండ్రులు ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని సూచించారు. పరిమితికి మించిన వేగంతో ప్రయాణించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని రోడ్డు నియమాలు పాటించండి - ప్రాణాలు కాపాడుకోండి కోరారు. "మీరు క్షేమంగా ఇంటికి చేరుకోవడమే పోలీసుల లక్ష్యం అన్నారు. ఆరీవ్ ఆలేవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ప్రమాద రహితంగా మార్చడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలి" అని సీఐ, ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, కౌన్సిలర్స్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పెంచాలి

**-ఎం సిపిఐ (యు) పార్టీ డిమాండ్**

పెద్ద గూడూరులి కొత్తగూడ/ గంగారం ఏప్రిల్ 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, సోమవారం రోజున గూడూరు మండల కేంద్రంలో మార్కెట్ ద్వారా ఏర్పాటు చేసిన, మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని, ఎంసిపిఐ (యూ) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంసిపిఐ (యూ) పార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం రైతులు వేసిన మిర్చి, పత్తి పంటలు అధిక వర్షాలు కురిసినందున జాలువారి పంటలు పాడైపోవడంతో, వాటి స్థానంలో మొక్కజొన్న సాగు చేశారు. మక్కలకు సరిపడా కొనుగోలు కేంద్రాలు లేక, మండలంలో 41 గ్రామాలకు ఒకే సెంటర్ ఏర్పాటు చేయడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పంటలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఒక ఎకరానికి 25 కింటాల మొక్కలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, అది కూడా ఆన్ లైన్ ద్వారా బుకింగ్ చేసుకున్న రైతులకు మాత్రమే వర్తిస్తుందని, దీనివలన అధిక దిగుబడి సాధించిన రైతులు, పట్టాలేని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన



వ్యక్తం చేశారు. ప్రభుత్వం 25 కింటాల నిబంధన ఎత్తివేసి రైతు పండించిన మక్కలు మొత్తం కొనుగోలు చేయాలి. ఏజెన్సీ గ్రామాలలో పట్టాలులేని రైతుల మక్కలను కూడా ఎలాంటి కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేసి, రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గూడూరు మండల కార్యదర్శి బందల వీరస్వామి, నాయకులు ఈసం రామయ్య, కటకం బుచ్చి రామయ్య, గుండగాని సత్తయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పై నుండి పడిన కొమరయ్య గౌడ్

ఎలిగేడు, ఏప్రిల్13, (తెలంగాణ పత్రిక)

ఎలిగేడు మండల్, దూళికట్ట గ్రామానికి చెందిన గీత కార్మికుడు భూసారపు కొమురయ్య గౌడ్ (58) వృత్తిలో భాగంగా ఈరోజు ఉదయం తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడం జరిగింది. గమనించిన తోటి గీత కార్మికులు హుటాహుటిన కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్ కి తరలించడం పరీక్షించిన వైద్యులు కొమురయ్య గౌడ్ కుడికాలు విరిగిపోయిందని వెంటనే ఆపరేషన్ చేసి రాడు వేయాలని తెలిపారు. వృత్తిపైనే ఆధారపడి బతుకుతున్న కొమురయ్య గౌడ్ ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సాయం కింద 15 వేల రూపాయలు మరియు ఎక్స్గ్రేషియా అందించి ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షులు నరసయ్య గౌడ్, మోకు దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.



## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**-మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్**



పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 13:(తెలంగాణ పత్రిక)

రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు.సోమవారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరి ప్రాణం అమూల్యమని రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలన్నారు.ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించడం వల్ల ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.వాహనం నడిపే సమయాల్లో సెల్ ఫోన్ ఉపయోగించవద్దని పేర్కొన్నారు.కాస్త ఏమరపాటు వహించిన ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు.వాహనాల బ్రేకులు, లైట్లు, ఇతర పత్రాలు సరిగా ఉంచుకోవాలని సూచించారు.పిల్లలకు రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సూచనలు చేశారు.డీటీఓ వెంకటస్వామి, రూరల్ సీఐ జార్జ్, ఎమ్మార్వో సతీష్ కుమార్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్, సర్పంచి పద్మజగన్, ఆర్ అండ్ బీ డీఈ వెంకటేశం, ఆర్టీసీ డీఎం సురేఖ, ఎక్సైజ్ సీఐ నాగేశ్వర్ రావు, డిప్యూటీ ఎమ్మార్వో చరణ్ సింగ్, తదితరులున్నారు.

## రోడ్డు నియమాలు పాటించాలి

**-ముధోల్ సీఐ రవీందర్ నాయక్**



ముధోల్: 13ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

ప్రతి వాహనదారుడు రోడ్డు నియమాలు పాటించినట్లయితే సురక్షితమైన ప్రయాణం కొనసాగించవచ్చని ముధోల్ సీఐ రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన పల్లె ప్రగతి ప్రణాళిక లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అలైవ్- అరైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఈనెల 13వ తేదీ నుండి 18 వరకు అలైవ్- అరైవ్ కార్యక్రమాన్ని న్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ద్విచక్ర తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని దానివల్ల కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయి పరిస్థితి ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సిస్, సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్, ఉప సర్పంచ్ కోరి లావణ్య -సాయి, ఈవో అన్వర్ అలీ, నాయకులు తాటివార్ రమేష్, జీవన్,మోహన్ యాదవ్, వార్డు సభ్యులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పోతన్న యాదవ్**




ముధోల్: 13ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేద్దామని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బి. పోతన్న యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం కడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ మండల ఇంచార్జి గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు ముఖ్య సమావేశం ఏర్పాటు చేసి బూత్ కమిటీల ను ఎన్నుకున్నారు. దీంతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను నెరవేరుస్తుందన్నారు. ఉచిత బస్సు, గృహ జ్యోతి, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు తోపాటు తదితర సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బాసర పుణ్యక్షేత్రానికి రూ.225 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారన్నారు. ముధోల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం రూ.200 కోట్లు మంజూరు చేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ రెడ్డి, సత్యనారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఏఐ మన జీవితంలో అత్యంత శక్తివంతమైనది

-డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక 13




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన ఐక్యుఎసి ఆధ్వర్యంలో వెబినార్ ఎఫ్ డి పి (ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం) ఎన్హాన్సింగ్ టీచింగ్ అండ్ లెర్నింగ్ స్కిల్స్ యూజింగ్ ఏఐ" అనే అంశం పైన ఐపిఈ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజ్) హైదరాబాద్ తో కుదుర్చుకున్న కొలబరేషన్ లో భాగంగా ఈరోజు ఐపిఈ డైరెక్టర్ శ్రీనివాసమూర్తి రామకృష్ణ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ ముఖ్య వక్తగా మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు ఉపాధ్యాయులు టీచింగ్ నైపుణ్యాలను ఎలా సులభతరంగా బోధించవచ్చునని రకరకాల ఉదాహరణలతో ఆన్లైన్లో హాజరైన వారికి వివరించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి మాట్లాడుతూ ఏ ఐ అనేది మన నిత్యజీవితంలో అత్యంత శక్తివంతమైనదనీ, అభివృద్ధి పథాన పయనించవచ్చుననీ, అభివర్ణిస్తూ రాబోవు కాలాన్ని శాసించే విధంగా పోటీ ప్రపంచంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ లోకమంతా ఏఐ పైన అవగాహన కలిగి ఉండాలని ఆశించారు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతమయ్యేలా కృషి చేసినందుకు డాక్టర్ వై. ఆంజనేయులు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ ఐక్యూఏసి కోఆర్డినేటర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి కి ముఖ్య వ్యక్తులకు ఐపిఈ మేనేజ్మెంట్ కి ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు, అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్. ప్రభాకర్ వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు వి. వాణి, పి. ధర్మపురి, ఎ. మనోహర్, శ్రీనివాస్, భిక్ష్మయ్య అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ



ముధోల్: 13ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా కేంద్రంలో మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ పోతన్న యాదవ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవలే పోతన్న యాదవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో జనరల్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో జిల్లా సెక్రెటరీ పదవి ఇవ్వడంతో పార్టీ అభివృద్ధి దిశగా పనిచేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, రామ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉపయోగపడేలా పల్లె దవాఖానాలు!

-డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్




కామారెడ్డి, ఏప్రిల్13(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా పల్లె దవాఖానాలు ఏర్పాటు చేయడం జరిగిందని కామారెడ్డి డిఎంహెచ్ఓ డాక్టర్ రవీందర్ గౌడ్ అన్నారు.సోమవారం సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామంలోని పల్లె దవాఖాన పనులను సర్పంచ్ ఉమర్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామీణ పల్లె ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు గ్రామాల్లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ధర్మారావుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానాను త్వరలో అందుబాటులో తేవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి,వజ్రం,సత్య,ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల రక్షణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

-వేగం కంటే.. ప్రాణం ముఖ్యం.. ప్రయాణం జరభద్రం..

-జమ్మికుంట రూలర్ సీఐ లక్ష్మీనారాయణ..

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక).







వీణవంక మండలంలో కోర్కల్ గ్రామంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో కరీంనగర్ జిల్లా సిపి సూచన మేరకు, రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అర్రైవ్ -అలీవ్ కార్యక్రమాన్ని వీణవంక పోలీసులు ఏర్పాటు చేయగా, ముఖ్యఅతిథిగా జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోర్కల్ బస్టాండ్ సమీపంలో గుంతలతో మారిన రోడ్డు మార్గాన్ని గమనించి, గ్రామ ట్రాక్టర్ల సహాయంతో మట్టి తెప్పించి, గుంతలు పూడుస్తూ రోడ్డు మార్గాన్ని ఫ్రంట్ బ్లేడ్ తో సహాయంతో చదును చేయించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా మొదటగా గ్రామంలోని రోడ్లను ప్రమాదాలు జరగకుండా, రోడ్డుపై ఉన్న గుంతలలో మట్టి పోయించడం, రోడ్డుకి ఇరువైపు చెట్లను తొలగించడం జరుగుతుందని, ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ సర్పంచ్, వైద్య సిబ్బంది, చురుకైన యువకులను కమిటీగా ఏర్పాటు చేయడం, ప్రమాదాలు జరిగినప్పుడు చురుకుగా స్పందించడం, ప్రమాదం జరిగినప్పుడు వెంటనే ప్రథమ చికిత్స అందించడం, సత్వరమే పోలీసులకు సమాచారం అందించడం, ప్రమాద బాధితుల ప్రాణాలను రక్షించడమే గ్రామ కమిటీ లక్ష్యమన్నారు. ప్రమాదం జరిగిన గంటలోపు సమయాన్ని గోల్డెన్ అవరని, ప్రమాదం జరిగిన గంటలోపు చికిత్స అందిస్తే, బాధితుల ప్రాణాన్ని కాపాడిన వారవుతారన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను వెంటనే ఆసుపత్రికి తరలించిన వ్యక్తులకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకం కింద ఆర్థిక సహాయాలను అందజేస్తున్నాయని, ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి, క్షతగాత్రులను విడిచి వెళ్లకుండా, ఆస్పత్రికి తరలించి తమ వంతు బాధ్యతగా మానవత్వంగా మెలగాలన్నారు.గ్రామ గ్రామాన రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ప్రజలందరూ విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి పౌరుడు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, తోటి వాహనదారులకు ఇబ్బంది పెట్టకుండా, ప్రభుత్వ నియమాలను, ట్రాఫిక్ రూల్స్ అనుసరిస్తూ గమ్యాన్ని చేరుతూ, గమ్యాన్ని సురక్షితంగా చేరుతూ, కుటుంబానికి అండగా నడుస్తూ, రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తూ, సమాజంలో దిక్సూచి వలె ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్,పూదరి రమ్యకృష్ణ – అనిల్, గ్రామ పాలకవర్గం, ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దక్షిణ కాశీలో భక్తుల శివనామస్మరణతో మారుమోగినది





భిక్కనూరు ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభూలింగ మహాక్షేత్రంలో సోమవారం చైత్రమాసం కృష్ణ ఏకాదశి ఈపవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తెల్లవారుజామున వచ్చి,దేవాలయం ప్రాంగణంలో ఉన్న మూలబావి నీటితో స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు,అభిషేకాలు సత్యనారాయణ స్వామి వ్రతాలు,పుట్టు వెంట్రుకలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు,స్వామివారి ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరిశర్మ, కొడకండ్ల సిద్ధగిరిశర్మ, న్యాలకంటి రాజేశ్వరశర్మ, తీర్థప్రసాదాలు భక్తులకుఅందజేశారు, అనంతరం హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారి శ్రీచంద్రమౌళి గుప్త ఆధ్వర్యంలో అన్న ప్రసాదం ఘనంగా నిర్వహించారు, ఈక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు, అన్నప్రసాదం నిర్వహించిన కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు,అలయ పున;నిర్మాణ కమిటీ అధ్యక్షులు తాటిపాముల లింబాద్రి, ఉపాధ్యక్షులు అందె దయాకర్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు నీల అంజయ్య,చీకోటి ప్రభాకర్, నాగర్తి రమేష్ రెడ్డి, బాపురెడ్డి,నారాయణ, బాగయ్య, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికుల కోసం శిక్షణ శిబిరం -- వైద్య శిబిరం

-ముఖ్యఅతిథిగా మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి ,ఏప్రిల్ 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో దేవునిపల్లి లోని లక్ష్మీదేవి ఫంక్షన్ హాల్లో ఈ ఏడాది హజ్కు వెళ్లనున్న యాత్రికుల కోసం హజ్ శిక్షణ శిబిరం ఈ రోజు ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరం మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగగా, జిల్లాకు చెందిన హజ్ యాత్రికులందరూ పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ పొందారు.ఈ శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో మైనార్టీ మత పెద్దలు మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమాశ్రీనివాస్ కూడా పాల్గొని యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మత పండితులు హజ్ యాత్రకు సంబంధించిన ముఖ్యమైన ధార్మిక నియమాలు, విధి విధానాలు, హజ్ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ప్రయాణ ఏర్పాట్లు, వసతి, రవాణా తదితర లాజిస్టిక్ అంశాలపై యాత్రికులకు సమగ్ర అవగాహన కల్పించారు. హజ్ యాత్రలో ఎదురయ్యే సమస్యలు, వాటికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా స్పష్టంగా వివరించారు. మహిళా హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, ప్రత్యేక కూర్చోవడం మార్గనిర్దేశం ఏర్పాటు చేయడం విశేషం.శిక్షణ శిబిరంలో పాల్గొన్న హజ్ యాత్రికులు తమ సందేహాలను నేరుగా మత పండితులు, నిర్వాహకులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ శిక్షణ శిబిరం వల్ల హజ్ యాత్రను సక్రమంగా, భక్తి భావంతో, సురక్షితంగా నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని యాత్రికులు తెలిపారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ హజ్ యాత్రికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ నుంచి హజ్కు వెళ్లే ప్రతి యాత్రికుడికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. మక్కాలో కూడా ఇక్కడి నుంచి వెళ్లే హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సహాయ సేవలు, సౌకర్యాలు అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు పాల్గొని శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేశారు.

## కెసిఆర్ కప్పు 2026 క్రికెట్ టోర్నమెంట్ సిరిసిల్ల టైటాన్స్ ఘనవిజయం

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఏప్రిల్ 13




ఈరోజు కేసీఆర్ కప్ 2026 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా సిరిసిల్ల టైటాన్స్ 94 పరుగులు చెయ్యగా.సిరిసిల్ల రాయల్స్ జట్టు చేదనలో భాగంగా 8 పరుగులతో ఓటమి పాలయ్యారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మేక ప్రదీప్ ఎన్నికయ్యారు. వీరిని సిరిసిల్ల టైటాన్స్ కెప్టెన్ నారోజు ఆంజనేయులు వైస్ కెప్టెన్ గొల్లపల్లి మహిపాల్అభినందించారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోని 99 రోజుల ప్రణాళిక లో

తెలంగాణ పత్రిక సిరిసిల్ల



భాగంగా ఈరోజు స్థానిక వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్ గారి ఆధ్వర్యంలో, సిరిసిల్ల పట్టణ పోలీస్ శాఖ వారు వార్డు ప్రజలకు రోడ్ సేఫ్టీ పైన అవగాహన కల్పించడంతో పాటు వాహన దారుల భద్రత కొరకు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్ గారు, మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్ గారు, వార్డు పోలీస్ అధికారి సాయి కృష్ణ గారు, రమణ గారు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 27 వ వర్ధంతి పాల్గొన్న ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు






**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక )**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 27 వ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెమోంటోలు మున్సిపల్ సిబ్బందికి దుస్తువులు పంపిణి చేశారు.తదుపరి శ్రీపాద కాలనీ వాసులు ఏర్పాటు చేసిన శ్రీపాద రావు నూతన విగ్రహాన్ని రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి ప్రారంభించి నివాళులు అర్పించారు.తదుపరి మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో శ్రీపాద రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్లు, సూడా చైర్మన్, పెద్దపల్లి జిల్లా నాయకులు, కార్యకర్తలు, శ్రీపాద రావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జాహీరాబాద్ లో ఘనంగా 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం

**తెలంగాణ పత్రిక జహీరాబాద్(ప్రతినిధి) ఏప్రిల్ 13,**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, గౌరవ రాష్ట్ర డీజీపీ మరియు చీఫ్ సెక్రటరీ గారి ఆదేశాల మేరకు, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజునా 'అరైవ్ అలైవ్' (ARRIVE ALIVE) రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్,భరత్ నగర్ లలో జరిగిన ఈ కార్యక్రమంలో జహీరాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ సైదా గారు, పట్టణ సీఐ శివలింగం గారు,టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్ గారు,ఎస్.ఐ శ్రీనివాస్ రెడ్డి గారు మరియు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు మునిసిపల్ చైర్మన్ యూనుస్ గారు,వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి గారు,వార్డు మెంబెర్ కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి గారు,ఎంపీఐ వెంకటయ్య గారు, ఆర్టీసీ డిపో మేనేజర్ స్వామి గారు మరియు జాహీరాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పాటించాల్సిన ఆవశ్యకతపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు దిశానిర్దేశం(అవగాహన




ప్రసంగాలు)చేశారు, జహీరాబాద్ టౌన్ పోలీసులు(సాంకేతిక ప్రదర్శన) ట్రాఫిక్ నియమాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ (PPT) మరియు వీడియోల ద్వారా ప్రజలకు వివరించారు,పట్టణ ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ జ్యోతి గారు (డెమో డ శిక్షణ) అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో సీపీఆర్ (CPR) ప్రాథమిక చికిత్సపై డెమో నిర్వహించారు,( ప్రోత్సాహకాలు) వాహనదారులకు(20)హెల్మెట్లు పంపిణీ చేసారు. రోడ్డు ప్రమాదాలను నివారించేలా ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తామని ప్రజలందరితో కలిసి అధికారులు ప్రతిజ్ఞ చేయించారు.సాంస్కృతిక కార్యక్రమాలు రోడ్డు భద్రతపై పాటల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. మరియు భాదితురాలు రానమ్మ గారి భర్త గత సంవత్సరంలో?? అల్గోల ఇ రోడ్ వద్ద ఆక్సిడెంట్ లో మరణించాడు.ఆమె భర్త హెల్మెట్ ధరించక పోవడం వల్లనా మరణించాడని ఆమె భావోద్వేగ్గని తెలియ పరిచినది. ఈ సందర్భంగా డీఎస్పీ సైదా మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని,హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని కోరారు. ప్రజా భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించగలమని వారు తెలిపారు.

## కామారెడ్డి కలెక్టరేట్లో ఎన్జీవోస్ ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ప్రారంభం

**కామారెడ్డి , ఏప్రిల్ 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాటీఎన్జీఓస్ సంఘం ఆధ్వర్యంలో, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో జిల్లాకలెక్టరేట్ ప్రాంగణంలో అంబలి పంపిణీ కేంద్రం, చలివేంద్రం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ కు వచ్చే ప్రజల కోసం ఏర్పాటు చేయడం, అలాగే రోజు వారిగా ప్రజలు కార్యాలయాలకు వివిధ పనుల కోసం వచ్చే వారి కోసం చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వేసవి కాలంలో ప్రజలు అధికంగా నీరు, ద్రవపదార్థాలు తీసుకోవడం చాలా అవసరమని, ఈ తరహా సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. టీఎన్జీఓస్ సభ్యులు చేపట్టిన ఈ చర్య అభినందనీయమని కొనియాడారు.ప్రజలకు ఉచితంగా అంబలి తాగునీరు అందించారు.ఈ కార్యక్రమం వేసవి కాలమంతా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఓట్టి చలివేంద్రం అంబలి కేంద్రం ఏర్పాటు చేయడానికి ప్రోత్సహిస్తున్న జిల్లా కలెక్టర్



అధికారులకు టీఎన్జీవోస్ కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి కార్యదర్శి ఎం నాగరాజు సహాధ్యక్షులు ఎం చక్రధర్ కోశాధికారి ఎం దేవరాజు ఉపాధ్యక్షులు రాజ్య లక్ష్మి జాయింట్ సెక్రెటరీలు రమణ కుమార్, రాజమణి ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్ కల్చరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ ఈసీ మెంబర్ శ్రీకాంత్ మరియు సాయినాథ్ కామారెడ్డి అర్బన్ తాలూకా కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు ఎం కిషన్ మరియు సమీకృత జిల్లా కార్యాలయపు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎంపీసీలో 982 మార్కులతో శ్రీ వెన్నెల ప్రతిభ


**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)**

తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన గుండా సురేష్--మంజుల దంపతుల కుమార్తె శ్రీ వెన్నెల ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటింది. మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం అభ్యసిస్తున్న ఆమె, ఆదివారం విడుదలైన ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 982 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన సాధారణ కుటుంబంలో పుట్టి పెరిగిన శ్రీ వెన్నెల కష్టపడి చదివి ఈ ఫలితాన్ని సాధించడం విశేషం. ఆమె సాధించిన ఉత్తమ ఫలితంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆమె ఆకాంక్షిస్తున్నట్లు తెలిపింది. విద్యార్థిని విజయంపై కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రశంసలు కురిపిస్తూ, ఆమె క్రమశిక్షణ, పట్టుదలే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు కూడా వెన్నెలను అభినందిస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

**-నూతన వస్త్రాలు అందజేత**



**కామారెడ్డి, ఏప్రిల్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

ఇల్లు లేని నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందనీ కామారెడ్డి జిల్లా మండలంలింగుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిలు అన్నారు. సోమవారం కురుమ మల్లవ్వ భర్త శివయ్య ప్రభుత్వ మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకొని గృహప్రవేశం చేసుకున్న సందర్భంగా వారికి వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని నిరు పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని మాజీ, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం వారు మాట్లాడుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలను అందిస్తున్నారని వివరించారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు పేదవారికి ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్నం మహేష్, దోమకొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సీతారం మధు, కుమ్మరి సాయిలు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర సహాయకులకు నగదు బహుమతి

**-అందజేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి , ఏప్రిల్13, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కమీషనర్ పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, హైదరాబాద్ ఆదేశానుసారం కామారెడ్డి ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లావ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎన్ఎమ్ఎమ్ఎస్ యాప్‌లో ముఖ గుర్తింపు ఆధారిత నమోదు ద్వారా అత్యధిక కూలీల హాజరు నమోదును చేసిన క్షేత్ర సహాయకులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సత్కరించారు.నాగిరెడ్డిపేట్ మండలం, లింగంపల్లి కలాన్ గ్రామానికి చెందిన ఎస్. అంజయ్య (238 కూలీల నమోదు), సదాశివనగర్ మండలం, మర్కల్ గ్రామానికి చెందిన కె. రాములు (216 కూలీల నమోదు), బిక్కనూరు మండలం, తిప్పాపూర్ గ్రామానికి చెందిన కె. నరేష్ (197 కూలీల నమోదు) అను క్షేత్ర సహాయకులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక్కొక్కరికి రూ.1000 నగదు బహుమతి అందించి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మధుమోహన్ , జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. సురేందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలకు రూ. 80వేల ఆర్వో వాటర్ ప్లాంట్ విరాళం



**ముధోల్: 13ఏప్రిల్(తెలంగాణ పత్రిక)**

తాము చదువుకున్న పాఠశాలకు జ్ఞాపికగా 2025-26 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ఆర్వో వాటర్ ప్లాంట్ ను విరాళంగా అందజేశారు.ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు రూ.80వేల పోగుచేసి పాఠశాలకు ఆర్వో వాటర్ ప్లాంట్ ను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. చదువుకున్న పాఠశాల కు పదో తరగతి విద్యార్థుల గుర్తుగా వాటర్ ప్లాంట్ ను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సమితి, ప్రబంధకారిణి సలహా సమితి సభ్యులు , ప్రధానా ఆచార్యులు,ఆచార్యులు విద్యార్థులను అభినందించారు.

## వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలి

-తొర్రూరు ఎస్సై అంజమ్మ



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

ద్విచక్ర వాహనదారులు ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తొర్రూరు ఎస్సై అంజమ్మ పిలుపునిచ్చారు. అరైవ్- అలైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని అమ్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా ఎస్సై అంజమ్మ పాల్గొని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, హెల్మెట్ ధరించడం వలన ప్రమాద సమయంలో రక్షణ కవచంలా పనిచేస్తుందని కోరారు. యువత గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన అసాంఘిక కార్యకలాపాలు, నేరాలను నియంత్రించవచ్చని సూచించారు. అదేవిధంగా మద్యం మత్తులో వాహనాలు నడపడం వలన డ్రైవర్ తో పాటు ఎదుటివారి ప్రాణాలు సైతం కూల్ పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ఏదైనా ప్రమాదం సంబంధించినప్పుడు తక్షణమే 108 లేదా 112 అత్యవసర నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్ మరియు గ్రామ పెద్దలు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ స్కూటీ డీ గాయపడిన వారికి హాస్పిటల్ కు తరలింపు



ఊర్కొండ ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊరుకొండపేట గ్రామ పరిధిలో నర్సంపల్లికి వెళ్ళే రోడ్డుపై బైక్ స్కూటీ ఢీకొన్నాయి.ఠాగూర్ తండాకు చెందిన జగ్య నాయక్ తండ్రి ఘస్య మరియు కుర్మిద్దకు చెందిన వర్కాల కృష్ణయ్య తండ్రి కోటయ్య ఢీకొట్టుకున్నారు.జగ్య నాయక్ తమ భార్యతో కలిసి కల్వకుర్తి పట్టణానికి బయలుదేరగా అలాగే వర్కాల కృష్ణయ్య తమ భార్యతో కుర్మిద్ద నుండి ఊర్కొండపేటకు బయలుదేరారు.తామిద్దరూ ఊర్కొండపేట సమీపంలో ఢీకొన్న ఘటన సోమవారం చోటుచేసుకుంది.ఇరువురికి అంబులెన్స్ ద్వారా కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.ఈ రోడ్డు ప్రమాదంలో కృష్ణయ్యకు అధిక గాయాలయ్యని స్థానికులు తెలిపారు.సమాచారం అందిన ఎస్సై కృష్ణదేవ పోలీస్ సిబ్బంది ఈ రోడ్డు ప్రమాదంపై ఘటన స్థలాన్ని పరిశీలించారు.

## అంబేద్కర్ జయంతికి రావాలని కోరిన కమిటీ అధ్యక్షులు, సర్పంచులు.



ఎలిగేడు, ఏప్రిల్13, (తెలంగాణ పత్రిక)

అంబేద్కర్ జయంతి ఉత్సవానికి రావాలని చింతకుంట విజయరమణారావును కోరిన ఉత్సవ కమిటీ అధ్యక్షులు సర్పంచులు. ఎలిగేడు మండల కేంద్రంలో మంగళవారం రోజున నిర్వహించే , బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవానికి రావాలని కోరుతూ సోమవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును తన నివాసంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పల్లెర్ల వెంకటేష్ గౌడ్ (నర్సాపూర్ సర్పంచ్), రాములపల్లి, రాకలదేవ్ పల్లి, సర్పంచులు మద్దెల రమాదేవి- సంపత్, సిద్ది తిరుపతి యాదవ్ కలిసి ఆహ్వాన పత్రికను అందించి ప్రత్యేకంగా ఆహ్వానించారు. తప్పక హాజరు అవుతానని ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపినట్లు వారు తెలిపారు.

# నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

-లెక్చరర్ ఉమాశేశారావు

కామారెడ్డి ,ఏప్రిల్ 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



నేడు రాజ్యాంగ పీతమ హుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒకవ్యక్తి కాదు ఒక శక్తి.ఆయన అందరి మనిషి ఒక వ ర్గానికి పరిమితం సరి కాదు ప్రపంచ చరిత్రలోనే అతి పెద్ద సుదీర్ఘ లిఖిత రాజ్యాంగంరూపకల్పనలో, ముసాయిదా క మిటీ అధ్యక్షుడిగా అత్యు న్న త రాజ్యాంగం ఈ దేశా నికి ఇ చ్చిన మహనీయు లు ఈరోజు మనంఅనుభ విస్తున్న స్వేచ్ఛ లు 'స్వా తంత్రాలు ఈ ఉద్యోగాలు హక్కులు ఈరాజకీ య పదవులు ఆయన భిక్ష దీర్ఘ కా లిక దృష్టిలో పెట్టు కొనిరూపొందించారు.ఆయన ప్రపంచం మెచ్చిన విద్యావేత్త,ఆయనస్వార్థం తో ఆలోచిస్తే ఆయన ఎన్నో పదవులు వెంట ప డి వచ్చేవిఆయనబాల్యం నుం చి చదువుకున్న సమయం వరకు స్వతగా కులవివక్షతో పడ్డ బాధలు వర్ణాతితం. ఆమహానుభా వుడి చూపు వల్లే ఈరోజు వెనుక బడిన, అల్ప సం ఖ్యాక, షెడ్యూల్ కులాలు షెడ్యూల్తెగలు, ఆదివాసీలు ఒకస్థాయిలో ఉన్నా రు.సామా జిక సమా న త్వశీ తో పాటు ఆర్థిక సమానత్వాన్ని కూడా కోరుకొని ఈ వర్గాలు వి ద్య ఉద్యోగ అవకాశాలు పొందాలని సంక ల్పం తో రిజర్వేషన్లను కల్పించారు రాజ్యాం గంలోని 17 వ ని బంధన అంటరానితనం నిర్మూలన ,అట్రాసిటీచట్టాలు, ఆదివాసీ చట్టాల ప్రో ది అంబేద్కర్ మేధోమ ద నంనుంచిజనించినవే .అంబేద్కర్ బట్టలు ఉత కడానికి కూడా, చాకలి క్షవరం చేయ డానికి మంగలి ముందు కు రా కపోవడంతో వాళ్ళ సోద రులే అతనికి వాటిని తీర్చారు మసూర్ నుండి గోరేగావ్ కి ప్రయాణం చేయడానికి ఎడ్ల బండి వాళ్లు ఎవరు ముందుకు రాకపోతే స్టేషన్ మాస్టర్ సహాయంతో బండి వాడి కి రెండిం తల కిరాయి ఇ చ్చి అంబేద్కర్ సోదరులే సొంతగా బండి నడుపుకొ నివెళ్లా రు.1927లో అంబే ద్కర్ బహిష్కృత' భార తి' అనే మరాఠీ పక్ష పత్రిక ప్రారంభించాడు. ఆ పత్రి కలో ఒక వ్యాసం రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నా డు. తిలక్ గనుక అంట రానివాడు గా పుట్టి ఉం టే'స్వ రాజ్యం నా జన్మహక్కు"అని ఉండడు.అస్పృశ్యత నివారణ నా ధ్యే యం నా జన్మ హక్కుఅని ప్రకటించి ఉండే వాడని వ్రాశాడు. అంటే ఆనా డు కులతత్వవాదులు పెట్టిన బాధలను ఎంతగా అను భవిం చాడో తెలుస్తుంది .1927లో ఛత్రపతి శివాజీ త్రిశతి జయంతి మహా రా ష్ట్ర అంతట గొప్పగా జరి గాయి.అంబేద్కర్ ఉత్సవ సంఘ అధ్యక్షుడైనబ్రాహ్మ ణులు బాలాయ శాస్త్రి ఆహ్వానం మేరకు అంబే ద్కర్ హాజరు అయి పేశ్వ ల సామ్రా జ్య పతనానికి ముఖ్యకారణంఅస్పృశ్యత ను పాటించ డమే అ న్నాడు. దళితులకు ప్ర త్యేకనియోజకవర్గాలుఇవ్వాల ని డిమాండ్ తో 1930 ,1931 సమావే శాలకుహాజరైన అంబే ద్కర్ కు గాంధీకి భేదా భిప్రాయాలు ఏర్పడ్డాయి. అంబేద్కర్ దళితు లకు ప్రత్యేక నియోజకవర్గ లు ఇవ్వాలని పట్టుబడగా గాంధీ ఒప్పుకో కపోవడం తో అంబేద్కర్ బయటకు వచ్చా డు.1932లో రామ్ సే మెక్డోనాల్డ్ కమ్యూనల్ అవార్డును ప్రకటించ డం జరి గింది.దీనితో కమ్యూ నల్ ప్రకారం దళితులకు ప్రత్యేక నియో జక వర్గం ప్రతిపా దించడం జరిగిం ది. అయిన సరైన న్యా యం జరగకపోవడం తో దళి తులసమస్య ల పరిష్కారానికి ఆల్ ఇండి యా ది ప్రెసెడ్ క్లాస్ కాంగ్రె స్ ,ఆలిండియా షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్ ,వంటి రాజకీ య సంస్థల ను ఏర్పరిచి వాటి ద్వారా దళితుల అభ్యున్నతికి కృషి చేశాడు. హిందు త్వంలోనిఅ సమానతలు, కులంయొక్క ప్రభావంతో అంబేద్కర్ తన యాభై ఆర వేట బౌద్ధ మతము స్వీకరించెను. 1956 అక్టోబర్ 14న నాగపూర్ లో అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించాడు. గాంధీతో అనేక విషయా ల్లో వి భేదించిన తాను మతం మార దలుచుకు న్నప్పుడు మాత్రం దేశా నికి చాలా తక్కువ ప్రమా దకరమైన దాన్ని ఎన్ను కుంటా నని బౌద్ధం భార తీయ సంస్కృ తిలో భాగమని ఈ దేశ చరిత్ర సంస్కృతులు తనమార్పి డివల్ల దెబ్బతినకుండా చూశాను అన్నాడు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణిం చలేదు.సాంఘిక సంస్కర ణలకు అంబేద్కర్ అనేక గ్రాంథాలు రాశాడు. ది ప్రాబ్లమ్ఆఫ్దిరూపి ,ప్రొవెన్షియల్ డి సెంట్రలై జేషన్ ఆఫ్ ఇంటీరియ ల్ ఫై నా న్స్ ఇన్ బ్రిటిష్ ఇండి యా, ది బుద్ధ ఇన్ ధర్మ ప్రధా నమైనవి ప్రసిద్ధ రచయిత డెవెర్లీ నికోలస్ డాక్టర్ అంబేద్క ర్ భారతదేశ ము ఆరుగురు మేధావుల్లో ఒకరని ప్రశం సించాడు.మహామేధావిగా సంఘ సంస్కర్తగా న్యాయ శాస్త్రవేత్త గా కీర్తి గాంచిన డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ 1956 డి సెం బర్ 6 మహాపరి నిర్వా ణం చెందాడు. సంఘసం స్కర్తగాప్రజాస్వామ్య పరిరక్షకునిగా మహా మేధావిగా ,విద్యావేత్తగా డాక్టర్ అంబేద్కర్ కు భారతరత్న అవార్డు ఇచ్చి ప్రభుత్వం తన గౌరవాన్ని నిలబెట్టుకుంది దేశంలో ప్రతి రాజకీయ పార్టీపై అంబేద్కర్ ప్రభావం ఉంది.ఇది కేవలందళి తులఓట్లుదక్కించుకోవడా నికి కానీ సమాజాభ్యు దయం జరగడం లేదని విమర్శ ఉంది. ఆయన అపార జ్ఞాపకశక్తి కొన్ని వేలపుస్త కాలపఠనం ,విషయప రిజ్ఞానం అత్యంత ప్రతిభచూపు తుంది కొ న్ని వర్గాలు ఎంత విమర్శ చేసినప్పటికీ భారత దేశ రాజ్యాంగ ఔన్నత్యానికి ఆయనే కీలకతరాయి ఒక మాట చెప్తూ ఎంత అత్యున్నత రాజ్యాంగ మైన పాలకులు చెడ్డవారైతే ఫలితాలు వేరుగా ఉం టాయి పరిపాలకులు మంచి వారైతే ఎంత చెడ్డ రాజ్యాం గమైన ఫలితా లు ఉత్తమంగా ఉంటా యి. అందుకే ఓటు బ్యాంకు రాజకీయాలు పోయి సామాజిక ఆర్థిక న్యాయాన్ని అంబేద్కర్ కొ ణంలోప్రతిభారతీ యుడు పొందిన్నాడే అతడికి నిజ మైన నివాళి కులం స్థానం లో ఆప్యాయత మతం స్థానం లో మానవత అల వర్చు కోవా లి ప్రతి ఒ క్క రూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సములా గ్రంగా చదవాలి. చాలా మంది భారతదేశంలో రాజ్యాంగం పట్ల అవ గాహన లేదు ప్రతి ఒక్కరు నిర్బంధం గా చదవాల్సి ఉంది. ఈ దేశా నికి మత గ్రంధాలు కాదు అంబేద్క ర్ రాజ్యాంగమే పరిష్కా రం.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆరైవ్ అలైవ్ కార్యక్రమం

-పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 13




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం,ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా ఆరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ చేపడుతున్న ఆరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రశంసనీయమని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా, నియమ నిబంధనలు పాటిస్తూ ప్రయాణిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.రోడ్డు భద్రత ఒక్క పోలీస్ శాఖ బాధ్యత కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. వేగం ప్రాణం తీస్తుంది అనే విషయాన్ని గుర్తుంచుకుని అధిక వేగంతో ప్రయాణించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించాలని కోరారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం ఆరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి అంశాలేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు.చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనలు కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ రఘు చందర్, ఆర్టీఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, ఎస్.ఐలు, మున్సిపల్ కౌన్సిలర్లు, సుమారు 300 మంది విద్యార్థులు ప్రజలు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు నాణ్యమైన విద్య



-బడిబాట కార్యక్రమంలో గ్రామాలలో విద్యార్థి తల్లిదండ్రులకు వివరిస్తున్న ఉపాధ్యాయులు





వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా మెల్లూరు, పెద్దాపూర్, శంశీరెడ్డి పల్లి, చర్లపల్లి తాండ గ్రామాలను సందర్శించి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, సీఎం కిట్, ఉదయం అల్పాహారం, పాలు, రాగి జావా వంటి సదుపాయాలపై అవగాహన కల్పించారు. జూన్ నుంచి పాఠ్యాంశాల బోధన ప్రారంభమవుతుందని, పదవ తరగతి విద్యార్థులకు ఆగస్టు నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వెంకటస్వామి, నరసింహారెడ్డి, సునీత, మెల్లూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఉపాధ్యాయురాలు జ్యోతి మరియు శంశీరెడ్డి పల్లి తండా, చర్లపల్లి తండా నందు రాధిక ప్రియదర్శిని, ప్రశాంతి దేవి మరియు స్థానిక ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 14 నుండి 15 సంవత్సరాలలోపు గల అమ్మాయిలకు క్యాన్సర్ వ్యాధి సోపకుండా ముందస్తుగా హెచ్ పి వి వ్యాక్సిన్




-డాక్టర్ శిరీష ,సౌజన్య

వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక):

14 నుంచి 15 సంవత్సరాలలోపు గల అమ్మాయిలకు క్యాన్సర్ వ్యాధి సోకకుండా ఉండడానికి ప్రభుత్వం లాంఛనంగా హెచ్ పి వి వ్యాక్సిన్ అనే ఇంజక్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. అందులో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్లో డాక్టర్ శిరీష సౌజన్య ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామంలో ముగ్గురి ఆడపిల్లలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ఇచ్చినట్లు తెలిపారు. ఒక్క వ్యాక్సిన్ విలువ 11 వేల రూపాయలు ఉంటుందని డాక్టర్ శీర్షా సౌజన్యలు తెలిపారు. ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లోని 14 నుండి 15 సంవత్సరాల లోపు బాలికలు తప్పకుండా వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. వ్యాక్సిన్ ఇచ్చే సమయంలో తండ్రి లేక తల్లి ఎవరో ఒకరు ఖచ్చితంగా అమ్మాయి వద్ద ఉండాలని సూచించారు. వ్యాక్సిన్ తీసుకునే అమ్మాయి ఓటీపీ ఆన్లైన్ చేసుకోవడానికి తప్పకుండా మొబైల్ ను వెంట తెచ్చుకోవాలని సూచించారు. వెల్దుర్తి మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో చదువుకునే ఇతర మండలాలకు చెందిన విద్యార్థులు ఉంటారు వారి సొంత గ్రామాల్లోనే వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం వలన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లు ఉండవని డాక్టర్లు సూచించారు. నిర్భయంగా వ్యాక్సిన్ తీసుకోవాలని తెలిపారు.

# మిర్యాలగూడలో అంబేద్కర్ జయంతి వేడుకల సన్నాహక సమావేశం

-ప్రతి ఒక్కరూ కలిసి జయంతి వేడుకలను విజయవంతం చేద్దాం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 3:(తెలంగాణ పత్రిక):-

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించేందుకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. సోమవారం మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులతో ఎమ్మెల్యే ప్రత్యేక సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఏడాది నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా? నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ వేముల వీరేశం ?ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రతి ఒక్కరి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు కేవలం ఒక్క వర్గానికి పరిమితం కావని, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ఆయన వేసిన పునాదులే నేడు మనకు మార్గదర్శకాలని కొనియాడారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు కలిసికట్టుగా ఉండి ఈ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా, విజయవంతం చేయాలని ఆయన కోరారు.సాధారణంగా ఉత్సవాల నిర్వహణలో ఎమ్మెల్యే స్వయంగా పిలిచి, ప్రజా సంఘాల అభిప్రాయాలను సేకరించడంపై నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చొరవను అభినందిస్తూ, వేడుకల విజయవంతానికి తమ వంతు సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు.? ఈ సమావేశంలో వివిధ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందన




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , ఏప్రిల్13, తెలంగాణ పత్రిక

ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన జిల్లాలోని మైనారిటీ విద్యాలయాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం అభినందించారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు విడుదల కాగా, తంగళ్ళపల్లి, వేములవాడ లోని మైనార్టీ సంక్షేమ గురుకుల విద్యాలయాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలువగా, వారిని అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని, పట్టుదలతో కృషి చేస్తే విజయాన్ని సాధించడం సాధ్యమవుతుందని ఆమె సూచించారు.ద్వితీయ సంవత్సరం బీపీసీ విభాగంలో ఎం.నందిని 1000 మార్కులకు గాను 977 మార్కులు, సుబియ తబస్సుం 969 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో బుష్రా కౌసర్ 1000 మార్కులకు గాను 985 మార్కులు కే.నమిత 979 మార్కులు సాధించి తమ ప్రతిభ చూపారు. అలాగే ప్రథమ సంవత్సరం ఎంఎల్ టీ విభాగంలో 500 మార్కులకు గాను సీహెచ్.మనోజ్, కే.నిరంజన్ 488 మార్కులు సాధించి జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకును సాధించారు. బి.సుకుమార్ 481 మార్కులు సాధించారు. ఎల్ ఎం అండ్ డీటీ విభాగంలో 500 మార్కులకు గాను ఎస్ ప్రణయ్ 491 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకును సాధించారు ఇ.రాహుల్ 490 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకును సాధించారు. డీ రామ్ చరణ్ 488 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకును సాధించారు అలాగే ద్వితియ సంవత్సరం ఎం ఎల్ టీ విభాగంలో 1000 మార్కులకు యు.హేమంత్ గాను 982 మార్కులు, ఎండీ శాదుల్ 973 మార్కులు ఎల్ మునీందర్ 967 మార్కులు సాధించారు. ఎల్ ఎం అండ్ డీటీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎస్.కే ఆదిల్ 977 మార్కులు, జే అభిషేక్ 959 మార్కులు, పీ రాజు 924 మార్కులు సాధించి ప్రతిభ చూపారు.కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని ఎం.ఎ.భారతి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉరుస ఫాతిమా, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# దానవత్ అమ్రు మృతి పట్ల సంతాపం తెలిపిన బిఆర్ఎస్ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 13:(తెలంగాణ పత్రిక):-

దామరచర్ల మండలం కేజేఆర్ కాలనీకి చెందిన దానవత్ అమ్రు సోమవారం ఉదయం వడ్ల ట్రాక్టర్తో మిర్యాలగూడకు వస్తుండగా మార్గమధ్యంలో ప్రమాదవశాత్తు కిందపడిపోవడంతో మృతి చెందారు. ఈ విషాదకర సంఘటనను తెలుసుకున్న నల్లమోతు సిద్ధార్థ హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని, మృతదేహాన్ని సందర్శించి అతని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ, అమ్రు పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా నిస్వార్థంగా సేవలందిస్తూ, కేజేఆర్ కాలనీలో పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసిన అంకితభావం కలిగిన కార్యకర్త అని కొనియాడారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి వెంట సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, యువ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## అరైవ్ - అలైవ్ రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమం




ఎలిగేడు, ఏప్రిల్13, (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిక్షత్మంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా దూళికట్ట గ్రామంలోని జిపి కార్యాలయం ఆవరణ సోమవారం రోజున రోడ్డు భద్రతపై గ్రామసభ నిర్వహించారు. ఎస్సై మధుకర్ మాట్లాడుతూ వాహనదారు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించి ఇంటికి క్షేమంగా చేరుకోవాలని ఎలాంటి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆవశ్యకతపై అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. ఎవరికైనా యాక్సిడెంట్ జరిగితే వారిని కాపాడాలని కాపాడిన వాడిది ప్రభుత్వ సర్టిఫికెట్ అందించడంతోపాటు ప్రోత్సాహసం అందిస్తుందన్నారు. ఈ కార్యక్కార్యక్రమంలో తాసిల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కరరావు, సర్పంచ్ కొమురయ్య, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం



వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక):

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని సహకార సంఘం సీఈవో అశోక్ తెలిపారు. మాసాయిపేట్ హస్తాల్పూర్ కుకునూర్ ఉప్పులింగాపూర్ దామరంచ హక్కింపేట్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రం లో బ్యానర్ ఏర్పాటుచేసి తూకం వేయడానికి మెషిన్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. హస్తాల్పూర్ గ్రామంలో తాసిల్దార్ శ్రీనివాస్ వ్యవసాయ అధికారిని ఝాన్సీ ఆర్ఐ నర్సింగ్ యాదవ్ సర్పంచ్ నరసింహారెడ్డి సీఈఓ అశోక్ కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఉప్పు లింగాపూర్ గ్రామంలో సర్పంచ్ భూపాల్ రెడ్డి వ్యవసాయ విస్తీర్ణ అధికారి హమీద్ తో కలిసి సీఈఓ అశోక్ ప్రారంభోత్సవం చేశారు. మరికొన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కలిసి ప్రారంభోత్సవం చేశారు. 15 రోజుల ముందుగానే కాంటలు ఏర్పాటు చేయడం జరిగిందని సీఈవో అశోక్ తెలిపారు. రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా ఉండేందుకే ముందస్తుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు ప్రజాప్రతినిధులు సహకార సంఘ సభ్యులు రైతులు ఉన్నారు.

## ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలి




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 13

సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపుకలెక్టర్ ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 63 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం 8వ పోషణ్ పక్ వాడ పోస్టర్ ఆవిష్కరించారు. ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ పథకం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్,జగిత్యాల, కోరుట్ల, ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ కార్యాలయ ప్రజా సంబంధాల అధికారి మామిండ్ల దశరథం

రాజన్నసిరిసిల్ల, 13 ఏప్రిల్ (తెలంగాణపత్రిక):




వార్తాపత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని అన్నారు గవర్నర్ కార్యాలయ ప్రజా సంబంధాల అధికారి మామిండ్ల దశరథం. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కార్యాలయంలో ప్రజా సంబంధాల అధికారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా స్వగ్రామం కొలనూరు కు వచ్చిన మామిండ్ల దశరథం ను తెలంగాణ పత్రిక సంపాదకుడు బూర్ల వెంకటేశం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొలనూరులోని మామిండ్ల దశరథం వ్యవసాయ క్షేత్రం వద్ద ఆయనను బూర్ల వెంకటేశం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పత్రికా రంగంలో జరుగుతున్న మార్పులు, పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల పనితీరు తదితర విషయాల గురించి చర్చించారు. చిన్న పల్లెటూరు నుంచి ఎదిగి గవర్నర్ కార్యాలయంలో ప్రజా సంబంధాల అధికారిగా బాధ్యతలు చేపట్టడం మన ప్రాంతానికి గర్వకారణమని తెలంగాణ పత్రిక సంపాదకుడు బూర్ల వెంకటేశం సంతోషం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు సీనియర్ పాత్రికేయులు, జన విజన్ కేబుల్ టీవీ చానల్ సీఈఓ జాన దయానంద్ ఉన్నారు.

# రోడ్డు భద్రత పైనేటి నుండి కామారెడ్డి జిల్లాలో విస్తృత కార్యక్రమాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 13, అఖండ దీపం:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కామారెడ్డిజిల్లా వ్యాప్తంగా రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. పోలీస్, రవాణా, ఆర్ ఓ బి, విద్య, వైద్య శాఖల సమన్వయంతో ఇతివృత్తంతో ఏప్రిల్ 13 నుండి 18 వరకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కలెక్టర్ చాంబర్ లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రణాళికలో భాగంగా చేపట్టే అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పాదచారులు, వాహనదారులకు రహదారి భద్రతపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు తమ పూర్తి శక్తి సామర్థ్యాలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఈ ప్రభుత్వం రైతుల కోసమా.. దళారుల కోసమా

-మొటిపల్లి తిరుపతి

కాంగ్రెస్ హయాంలో రైతులు తమ పంటను మద్దతు ధరకు అమ్ముకోలేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీ, కేరళ పర్యటనల్లో బిజీగా ఉంటూ గాలి మోటార్లలో తిరుగుతున్నారని, వారికి నేల మీద ఉన్న రైతుల బాధలు పట్టడం లేదని విమర్శించారు. సదాశివపేట మార్కెట్లో ఇప్పటికే కొన్న శనగలను కూడా, బిల్లులు కావడం లేదని సాకుతో బస్తాలు ఖాళీ చేసి రైతులకు వెనక్కి ఇచ్చేయడం అత్యంత దారుణమని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన 60 వేల క్వింటాళ్ల శనగలను వెంటనే రూ. 5,870 మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రతి పంటకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు ఆ మాటను 'బోగస్' చేసిందని విమర్శించారు. కనీసం సన్న వడ్లకైనా బోనస్ ఇస్తారో లేదో స్పష్టం చేయాలన్నారు. మొక్కజొన్న, జొన్న, సన్ ఫ్లవర్ కొనుగోలుపై ప్రభుత్వ స్పష్టత అవ్వకపోవడంతో రైతులు పక్క రాష్ట్రాలకు వెళ్లి తక్కువ ధరకే అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కనీసం 24 గంటల ఉచిత విద్యుత్ కూడా ఇవ్వడం లేదని, కేవలం 10 గంటల కరెంటుతో పంటలు ఎండిపోతున్నాయని విమర్శించారు. "కరెంటు ఇవ్వరు, రైతుబంధు వేయరు, బోనస్ ఇవ్వరు, పండిన పంటను కొనరు. ఈ ప్రభుత్వం రైతుల కోసమా? లేక కాంట్రాక్టర్లు, దళారుల కోసమా?" అని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తక్షణమే ఢిల్లీ పర్యటనలు ఆపి, పంట కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ప్రజావాణికి 270 దరఖాస్తుల రాక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , ఏప్రిల్13, తెలంగాణ పత్రిక

ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 270 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ప్రణాళిక అధికారి, సీ,డీ,ఈ సెక్షన్, తహసీల్ ఆఫీస్ రుద్రంగి, తహసీల్ ఆఫీస్ సిరిసిల్ల, అటవీ శాఖ, జిల్లా ఎక్సైజ్ అధికారి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈఓ, ఆర్ అండ్ బీ, జీజీహెచ్ సిరిసిల్ల, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి, జిల్లా పశు సంవర్ధక అధికారి, జిల్లా మైనింగ్ అధికారి, సబ్ రిజిస్ట్రార్ సిరిసిల్ల, డీపీఆర్ఓ, జిల్లా వ్యవసాయ అధికారి, సహకార అధికారికి ఒకటి చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారి, నీటి పారుదల శాఖ, జిల్లా వైద్యాధికారి, తహసీల్ ఆఫీస్ చందుర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 2 చొప్పున, జిల్లా విద్యాధికారి, తహసీల్ ఆఫీస్ వేములవాడ, బోయినపల్లికి 3 చొప్పున, ఉపాధి కల్పన అధికారి, తహసీల్ ఆఫీస్ గంభీరావుపేట, ఆర్డీఓ వేములవాడకు 4 చొప్పున, విద్యుత్ శాఖ, ఎస్పీ కార్యాలయం, తహసీల్ ఆఫీస్ ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ కు 5 చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, తహసీల్ ఆఫీస్ వేములవాడ రూరల్, కోనరావుపేట, ఆర్డీఓ సిరిసిల్లకు 6 చొప్పున, తహసీల్ ఆఫీస్ తంగళ్ళపల్లి, ఇల్లంతకుంటకు -7 చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 8, జిల్లా పంచాయతీ అధికారికి 13, గృహ నిర్మాణ శాఖకు 68, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి 73 వచ్చాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

-అవసరమైన చోట రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం
-హాజరైన ఎస్పీ, వివిధ శాఖల అధికారులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13, తెలంగాణ పత్రిక

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పీఆర్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్, వైద్య, ఎక్సైజు, విద్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ కమిటీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా గతనెలలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా చర్చించిన అంశాలపై సమీక్ష చేశారు. రవాణా, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పోలీస్ శాఖ సంయుక్తంగా చేసిన సర్వే వివరాలపై ఆరా తీశారు. రవాణా శాఖ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.జిల్లాలో ఇప్పటి దాకా జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ గుర్తించారు? ఎన్ని పూర్తి చేశారో ఆరా తీశారు. జిల్లాలో మొత్తం 21 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని, 13 పనులు పూర్తి అయ్యాయని, మిగతా పనులు చేసేందుకు పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆర్ అండ్ బీ అధికారులు తెలిపారు. వేములవాడ నుంచి కరీంనగర్ రోడ్డులో అవసరమైన సైన్ బోర్డ్ పెట్టాలని, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో అరైవ్.. అలైవ్ లో భాగంగా ఈ నెల 15 వ స్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.



అన్ని పాఠశాలల ముందు సైన్ బోర్డ్ పెట్టాలని, రోడ్ క్రాసింగ్, సైకిల్ సేఫ్టీ డ్రైవింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ఇతర అంశాలపై విద్యార్థులతో వారి తల్లితండ్రులకు లేఖ రాయించాలని తెలిపారు. ఈ నెల 16 వ తేదీన మండల సభ నిర్వహించాలని ఆదేశించారు ఈ నెల 17వ తేదీన ఆర్ టీ సీ డ్రైవర్లు, కండక్టర్లు, ప్రైవేట్ స్కూల్ బస్, ఆటో, మున్సిపల్ శానిటేషన్ వాహనాల డ్రైవర్లకు గోల్డెన్ హవర్, సీపీఆర్ పై ట్రైనింగ్ ఇవ్వాలని, అందరికీ కంటి పరీక్షలు చేయాలని సూచించారు. అలాగే వాహనాల తనిఖీ చేయాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్ లేకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్ ఇతర తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర వైద్య సదుపాయం, క్షతగాత్రులను హాస్పిటల్ కు తరలించి ప్రాణాలు కాపాడే వారికి రహవీర్ అర్థిక సహాయం, క్యాష్ లెస్ వైద్యంపై సమీక్ష చేశారు. అరైవ్.. అలైవ్ అమలు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్.. అలైవ్ కింద జిల్లాలో వివిధ కార్యక్రమాలు అమలు చేస్తామని ఎస్పీ మహేష్ బీ గీతే తెలిపారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత నియమాలు పై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.సమావేశంలో నేషనల్ హైవే ఈఈ సురేష్, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీటీఓ లక్ష్మణ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దిన్, జీజీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, వేములవాడ ఆర్టీసీ డీఎం శ్రీనివాస్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఊరట

-అంగన్వాడీ టీచర్ల మెరుగైన సేవల కోసం స్మార్ట్ ఫోన్లు పంపిణీ.
-దివ్యాంగులకు ల్యాప్ టాప్స్, టాబ్స్ అందించి వారి జీవనోపాధికి కృషి చేస్తున్నాం.
-ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి..
-అన్ని వసతులు, నాణ్యమైన సేవలకు కేరాఫ్ అడ్రస్ గా పెద్దపల్లి జిల్లా వైద్యశాల..
-ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా ప్రధాన వైద్యశాల లో సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్స్ లో సోమవారం రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎనిమిదవ పోషణ పక్షం 2026 కార్యక్రమంలో పాల్గొని పలువురు మహిళలకు ప్రభుత్వం తరుపున సీమంతం చేసి వారిని ఆశీర్వదించి 304 మంది అంగన్వాడీ టీచర్లకు రూ. 42.28 లక్షల విలువ గల స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు అనంతరం 13 మంది దివ్యాంగులకు రూ. 8.60 లక్షల విలువ గల ల్యాప్ టాప్స్, టాబ్స్ పంపిణీ చేసి నియోజవర్గంలోని 513 మంది లబ్దిదారులకు రూ. 1.62 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఊరట అని అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వసతులు, పూర్తిస్థాయిలో డాక్టర్లు, మందులు, కార్పొరేట్ స్థాయిలో సేవలు అందించి రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల గుర్తింపు తెచ్చుకున్నదని చెప్పారు. ప్రజలు మాత శిశు సంక్షేమం, ఇతరత్రా వైద్య సేవలకు ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఒకవేళ ఈ ఆసుపత్రిలో సేవల కంటే మెరుగైన వైద్య సేవలు అవసరమైన పక్షంలో హైదరాబాద్ లోని నిమ్స్ లో వైద్య సేవలు అందించే బాధ్యత తనదన్నారు. దివ్యాంగులకు ల్యాప్ టాప్స్ మరియు టాబ్స్ పంపిణీ చేసి వారి జీవనోపాధికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. అంగన్వాడి టీచర్లు మెరుగైన సేవలను అందించడానికి తోడ్పాటుగా ప్రభుత్వం వారికి స్మార్ట్ ఫోన్లు అందిస్తూ పేద పిల్లలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక చొరవ తీసుకొని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని అదేవిధంగా వారికి తగిన సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. వారితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకొనే పిల్లల సంఖ్యను పెంచి వారికి మరింత మెరుగైన విద్య అందించాలని కోరారు. ఇప్పటికే అంగన్వాడీ టీచర్లు నిబద్ధతతో పనిచేస్తూ ప్రభుత్వ ప్రోగ్రాములను నిర్వహిస్తూ మత శిశు సంక్షేమానికి తోడ్పాటును అందిస్తున్నారని చెప్పారు. టీచర్లకు కొత్తగా ప్రభుత్వం వారికి స్మార్ట్ ఫోన్లు అందించడం జరుగుతుందని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అంగన్వాడీ టీచర్లను కోరారు. గ్రామస్థాయిలో ప్రతి కుటుంబానికి



ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. తాను శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత నుండి 17 కోట్ల పైచిలుకు సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు అందజేశామని గుర్తు చేశారు. అలాగే నిమ్స్ ఆసుపత్రిలో వైద్య ఖర్చులకు సహాయంగా 9 కోట్ల విలువైన ఎల్ ఓ సీ చెక్కులను అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. ప్రజల ఆశీస్సులతో నిరంతర సేవలు అందించడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ జిల్లా అధికారి వేణు గోపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్లు ముస్కాన్ నాజ్ నయ్యర్, అంతటి పుష్పలత, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143